
ON THE INDUS RIVER



దీ ఇండస్ పై కొన్ని వ్యాసాలు బై వారాణసి ఉమా శ్రీ రామ కృష్ణ
అఫ్ అమరావతి

GODDESS OF  **INDUS REVER**



INDUS RIVER

ఆన్ ది ఇండస్ -1   indusrk 21-12-25

ఇండస్ నది మీద దాదాపు 16 వ్యాసాలు సిద్ధం చేసి ఉంచాను . వాటికి ముందు మాటలాగా ఒక మాట చెప్పదలిచాను .

<> ఇండస్ అనే నది పెరీ హై పవర్ లైన్ లోని కరెంటు తీగ లాంటిది.అనుకుంటే ఇండస్ నదికి కలిసిన ఉపనదులు మెయిన్ పవర్ లైన్ కు పక్కన వుండే మరికొన్ని కరెంటు తీగలు .

హై పవర్ లైన్ వెళ్లిన దారుల్లో అనేక భారీ పరిశ్రమలు అభివృద్ధి చెందినట్లు - ఇండస్ నది పారిన చోట విస్తారమైన నాగరికత వర్ధిల్లింది . తమకు వచ్చే పవర్ లైన్ లో సెలల తరబడి   హై వోల్టేజీ వస్తూ వున్నా , లో వోల్టేజీ వస్తూ వున్నా ప్రజలు ఆ పవర్ లైన్ ను ఇష్టపడరు . అది కల్పించే అసౌకర్యాలతో సర్దుకు పోరు . చేసేది ఏమీ లేదనుకున్నపుడు సౌకర్యవంతంగా వుండే వేరొక చోటకు తరలిపోతారు . ఇండస్ నదికి వచ్చే నీటి లోని హెచ్చు తగ్గులు కల్పించే అసౌకర్యాలు ను చూసి ఇండస్ నాగరికతా వాసులు - సౌకర్యవంత మైన వేరొక చోటును ఎతుక్కుంటూ తరలి పోయారు .అని నేను విశ్లేషిస్తాను . <>

— సింధు లేదా - హిందూ- లేదా ఇండస్   –

"బిందువు బిందువు కలిసి సింధువు ఐంది "- అని మనకొక మాట వున్నది . అంటే "బిందువు బిందువు కలిసి సముద్రము గా ఐంది" అని దాని అర్ధము . సింధు అంటే సముద్రము . సముద్రము అంటే బిందువు బిందువు కలిసి పెద్ద మడుగుగా ఏర్పడిన ప్రాంతము అని.

నేటి పాకిస్తాన్ , ఇండియా , చైనా , మరియూ ఆఫ్ఘనిస్తాన్ లోని 1.165 million km². భూగములో విస్తరించివున్న నీటి ని గురించి చెప్పటానికి "సింధు" అనే పదము వాడుతారు .

"Sindh": "సింధ్" అనే పేరు మీద నేటి పాకిస్తానుతో ఒక ప్రాంతము వుంది . ఈ ప్రాంతము సింధు నదియొక్క పరీవాహక ప్రాంతము .ఈ నదీ పరీవాహక ప్రాంతాము గురించి చెపుతున్నపుడు దీనిని “సింధ్” అని పేర్కొంటారు . ఈ ప్రాంతము గురించి రాసేటపుడు ఇంగిలీషు లో అయితే "sindh " అనే స్పెల్లింగ్ ను , అదే   నది గురించి   రాయాల్సి వచ్చినపుడు "Sindhu,": అనే స్పెల్లింగ్ ను రాయాలని పాకిస్తాను ఒక చట్టము చేసుకుంది . బ్రిటిష్ వారు "సింధు" నది అనే మాట నుండి "సింధ్ " అనే మాటను తమ ఉచ్చారణలలోని అలవాట్ల ప్రకారం రూపొందించారు.

“సింధ్” మరియూ “సింధు” అనే మాటలను ఇంగిలీషు లో ఎలా రాయాలో చెపుతూ వాటి మధ్య వ్యత్యాసము ఏమిటో తెలుపుతూ , 1988 లో పాకిస్తాను ఒక చట్టం చేసింది . “సింధ్” అన్న   అన్న మాట పాకిస్తాన్లో వున్న ఒక ప్రాంతాన్ని గురించి చెప్పటానికి – - "సింధు " అనేమాటను సింధు నది గురించి చెప్పటానికి వాడుతూ వుంటారు .

పురాతన గ్రీకులు "సింధు " నది ని ఇండస్ నది అని పేర్కొనేవారు. అట్లాగా "సింధు" నది "ఇండస్" నది ఐంది . ఇండస్ మూలంగా ఇండియా అనే పేరు వచ్చింది .

అరబ్బులు /పెరిషియన్లు సింధు నది పరివాహక ప్రాంతంలో ఉన్నప్రజల గురించి చెపుతున్నాము   అని చెప్పవలసి వచ్చినపుడు “సింధు ప్రజలు “ అనటానికి బదులు “ “హిందు”   ప్రజలు అంటూ చెప్పే వారు . సింధు లోని ” సి “ అనే అక్షరాన్ని అరబ్బులు /పెరిషియన్లు సరిగా ఉచ్చరించ లేక “సి “బదులు” హి” అను పలికినందువలన సింధు ప్రజలు హిందూ ప్రజలు అయ్యారు . "Hindu" అనే మాట వేదాల్లో లేదు .ఈ హిందూ లేదా సింధు ప్రజలు అనుసరించిన జీవన విధానమే సింధూ / హిందూ నాగరికత .

అంతర్జాతీయంగా వున్నవారు - ఎటువంటి గందర గోళం లేకుండా సింధు నది గురించి అర్థం చేసుకోవటం కోసమని - సింధు నదిని - ఇండస్ నది అని రిఫర్ చేస్తూ వుంటారు . ఇండస్ లోయ ప్రాంతానికి అనేక నదులు నీరు తీసుకొస్తూ ఉంటాయి . అతి ఎక్కువ నీరు తీసుకొచ్చే నది సింధు నది. ఈ సింధు నీటిని వాడుకొని వృద్ధి చెందిన నాగరికతను సింధు నాగరికత అంటారు .ఈనాటి మన జమ్మూ & కాశ్మీర్ , హిమాచల్ ప్రదేశ్ , పంజాబ్ , రాజస్థాన్ , హర్యానా , చండీగఢ్ లు ఆనాటి సింధు నది పరీవాహక ప్రాంతం లోనివి .

నావివరణ - పాకిస్తాన్ దేశము సింధు —సింద్ అనే మాటల మీద ఒక చట్టము చేసింది అని చెప్పాను . ఒక చట్టం చేయవలిసిస్నంత గొప్ప కారణం ఏమొచ్చింది ? అని ఆలోచిస్తే - ఎవరన్నా పొరపాటునో గ్రహపాటునో సింధ్ ప్రాంతాన్ని హింద్ ప్రాంతము అని పేర్కొంటే - వారిని పట్టి కోర్టుకు ఈడ్చాలనే ఆ చట్టము చేసి ఉంటుందని - నా సొంత అభిప్రాయము

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

ఆన్ ది ఇండస్ -2 indusrk 22-12-25

పాకిస్తాన్ లో ఉన్న" సింధు " ప్రాంతము ను - గురించి సింధు నది గురించి - ఎటువంటి గందరగోళానికి తావివ్వకుండా చెప్పటానికి గానూ “సింధు” నదిని ఇండస్ నది అని పేర్కొంటారు . మనమూ అదేచేద్దాము .

ఈ ఇండస్ రివర్ (Sindhu River) టిబెట్ లోని Bokhar Chu అనే ప్రాంతంలో ఒక హిమనీ నాదం { మంచునీటి కరిగినందువల్ల వచ్చే ప్రవాహంగా బయలు దేరుతుంది . ఇది నేటి మౌంట్ కైలాష్ మరియూ లేక్ మానసరోవర్ కి సమీపంలో ఉంటుంది . మనము పిలిచే మౌంట్ కైలాష్ అనే పేరుకు "kelāsa," అనే సంస్కృతపు మాట మూలము { "kelāsa,అంటే అర్థం -- క్రిస్టల్ లేదా స్ఫటికము }. టిబెటియన్ ప్రజలు ఇదే పర్వతాన్ని "Gang Rinpoche" { అనగా మంచులో కెల్లా విలువైన వజ్ర సమాన మైన మంచు కల శిఖరము } అంటారు .అక్కడనుండి బయలు దేరిన ఈ ఇండస్ రివర్ లడఖ్ గుండా భారత భూభాగం లోకి వస్తుంది .

ఈ నది బయలు దేరిన చోటుని Sênggê Zangbo అని . Sênggê Kanbab అని లేదా "Lion's Mouth" అని అంటారు , అందువలన ఇండస్ నది Sênggê Zangbo అనే చోట బయలు దేరింది అని చెపుతారు ..ఈ ప్రాంతాము నేటి టిబెట్ అధీనం లోని చైనాలోనిది . అందువల్ల ఈ నాటి చెరిత్రకారులు ఇండస్ నది పుట్టుక చైనాలో జరిగినట్లు ఒక్కోసారి రాస్తూ వుంటారు

మౌంట్ కైలాష్ యొక్క నాలుగుదిక్కులూ నాలుగు నదులకు జన్మ స్థలాలుగా వున్నాయి . బ్రహ్మ పుత్రా నది మౌంట్ కైలాష్ కు తూర్పు దిక్కున పుట్టి -యర్లుంగ్ త్సాంగ్పో అనగా గుర్రపు నది - అనే పేరున టిబెట్ లో ప్రవహించి భారత దేశముకుండా నేటి బంగ్లా దేశ్ కి వెళ్లి అక్కడ

గంగా నదితో సంగమించి బే అఫ్ బెంగాల్ లో కలిసి పోతుంది .టిబెట్ లో ఈ నది పేరు Yarlung Tsangpo అనగా the "river of the upper valley" అని అర్ధము

మౌంట్ కైలాష్ కు పశ్చిమ దిక్కున సట్లెజ్ నది పుడుతుంది. అది అక్కడనుండి ఇండియాలోని హిమాచల్ ప్రదేశ్ లోకి వచ్చి ఆపై నేటి పాకిస్తాన్ కి వెడుతుంది . టిబెట్ లో దీనిపేరు Langchen Khabub, అనగా ఏనుగుల నది అని .ఇండియాలో ఇదే సట్లెజ్ నది పేరు సట్లెజ్ లేదా సూత్రే {Sutre }నది. పాకిస్తాన్ లో దీనికి సట్లెజ్ అనేపేరు తో పాటు రెడ్ రివర్ అనే పేరుకూడా వుంది .

మౌంట్ కైలాష్ కు ఉత్తర దిక్కున ఇండస్ లేదా సింధు నది పుట్టింది .టిబెట్ లో దీనిపేరు Singi Khamban or Sengge అనగా సింహపు నది అని . ఇది మానస సరోవరం నికి సమీప ప్రాంతం లో బయలు దేరి ఇండియా లోని లడఖ్ లోకి వచ్చిపాకిస్తాను లో ప్రవేశిస్తుంది .

మౌంట్ కైలాష్ కు దక్షిణ దిక్కున కర్నాలి KARNALI అనే నది పుడుతుంది .టిబెట్ లో దీని పేరు Macha Khabub, లేదా నెమలి నది . ఇది మొదట నేపాల్ లోకి ఆతరువాత ఇండియాలోకి వచ్చి గంగానది కి ఉపనదిగా మారుతుంది .

పై వివరణలు బట్టి గటిబెటియన్లు తమ నదులకు జంతువుల పేర్లు పెట్టారని తెలుస్తుంది .

ఇక టిబెట్ వారి భాషలో దిక్కుల పేర్లు
Shar- అనగా తూర్పు- తూర్పుదిక్కున నివసించే ప్రజలు షేర్పాలు అయినారు
Lho అంటే దక్షిణపు దిక్కు . ఆ దిక్కున నివసించే ప్రజలు లోఫాలు
Nub అంటే పడమర దిక్కు
Chang అంటే వుత్తరం దిక్కు - చాంగ్ అనే మనిషి ఉంటే అతడు ఉత్తరపు దిక్కున నుండి వచ్చిన మనిషి అని.
{ఈ దిక్కుల సంగతు లు జెనరల్ నాలెడ్జి కోసం చెప్పా ను }

ఇండస్ నది ముందుకు సాగుతూ ఉండగా దాని యొక్క ఎడమ చేతి వైపు నుండీ   ఝెలుమ్ , చీనాబ్ , రావి , బియాస్   , సట్లెజ్ { Jhelum, Chenab, Ravi, Beas, and Sutlej } నదులు వచ్చిదానిలో కలుస్తాయి . అయితే ఇవి విడివిడి నదులుగా వచ్చి కలవవు . అవి కలిసే విధం కింద వివరించినట్లు ఉంటుంది .

ముందుగా "చీనాబ్" నది బయలు దేరింది అనుకుంటే - కొద్దీ దూరం తరువాత దానిలోకి "ఝెలుమ్" నది వచ్చి కలుస్తుంది . ఇవి రెండూ   కలిసి కొంత దూరం సాగేక దీనికి "రావి" నది వచ్చి కలుస్తుంది .ఇప్పటికి ఇది మూడు నదుల ప్రవాహం గా ఐంది.

ఇక బియాస్ నదివున్నది కదా ? అది తన జన్మ స్తానం నుండి 470 కిలోమీటర్లు ప్రవించిన తరువాత - వచ్చి   సట్లెజ్ నదిలోకలుస్తుంది   . ఇట్లగ్గా సట్లెజ్ నది రెండు నదుల ప్రవాహం .

పై న చెప్పిన మూడునదుల ప్రవాహము తో చీనాబ్ నది ఎంతో ముందుకు సాగినాక - రెండు నదుల ప్రవాహంతో వున్న సట్లెజ్ నది వచ్చి అందులో కలుస్తుంది . ఇప్పటికి మొత్తము ఐదు నదులు అయినవి .ఈ నదులన్నింటికీ   కలిపి "Panjnad పంజాద్ " రివర్స్ అనిపేరు . ఈ Panjnad అనే మాటయే ఏ పంజాబ్ ఐంది అని ఒకరంటే , కాదు పంజాబ్ అనే మాటఏ పంజాద్ అయిందని ఇంకొకరు అంటారు . చివరికి ఈ ఐదు నదులు పోయి   ఇండస్ నదిలో కలుస్తాయి. దీనికి గురించి <>మరింత వివరం గా <>

మొదటిగా -- చీనాబ్ నది హిమాచల్ ప్రదేశ్ , ఇండియా , లోపుట్టి   జమ్మూ -- కాశ్మీర్ ద్వారా   పాకిస్తాన్ కు వెళ్లి అక్కడ   ఝెలుమ్ మరియూ రావి నదులను తనలో కలుపుకుంటుంది . ఇట్లా చీనాబ్ మూడు నదుల ప్రవాహం . ఈ చీనాబ్ నది వెళ్ళి పాకిస్తాన్ లోని Mithankot, వద్ద ఇండస్ నదిలో కలుస్తుంది . ఇది పంజాబ్ నదులలో ఒకటి అని చెప్పుకున్నాము కానీ ఇది నేటి భారత దేశపు పంజాబు రాష్ట్రములో పారదు . భారత దేశవిభజన సందర్భంగా – పాకిస్తానులోని ని భూభాగంగా మారిన పంజాబు ప్రాంతములో ప్రవాహిస్తూ ఉంటుంది .

Jhelum ఝెలుమ్ నది కాశ్మిర్ లోయలో జన్మించి జమ్మూ అండ్ కాశ్మీర్ ద్వారా పాకిస్తానుకు వెళ్లి , అక్కడ చీనాబ్ చీనాబ్ నదిలో కలుస్తుంది .ఇది చీనాబ్ కలిసిన మొదటి నది , ఇది పంజాబ్ నదులలో ఒకటి అని చెప్పుకున్నాము కానీ ఇది నేటి భారత దేశపు పంజాబు రాష్ట్రములో పారదు . భారత దేశవిభజన సందర్భంగా – పాకిస్తానులోని ని భూభాగంగా మారిన పంజాబు ప్రాంతములో ప్రవాహిస్తూ ఉంటుంది .

"రావి "నది హిమాచల్ ప్రదేశ్ లో పుట్టి   , 162 km దూరము ఇండియాలోని పంజాబ్ కుండా ప్రవహించి , పాకిస్తానుకు భారత్ కు మధ్య కొంత సరిహద్దును నిర్ణయిస్తూ ముందుకు

సాగి, చీనాబ్ నదిలో కలుస్తుంది . { చీనాబ్ లో కలిసిన రెండవ నది } ఇప్పుడు ఈ చీనాబ్ ,ఝీలుమ్ -రావి లు ఒక ప్రవాహం అయ్యాయి .

" బియాస్ నది" రోహ్తాంగ్ పాస్ - హిమాచల్ ప్రదేశ్ ,లో పుట్టి కులు మనాలి లోయలకుండా పంజాబ్ కి వచ్చి 470 కిలో మీటర్ల దూరము ఇండియాలో ని పంజాబులో పారుతూ పంజాబును సారవంతం చేస్తూ చివరకి పంజాబులోనే సట్లెజ్ నదిలో కలుస్తుంది . ఇప్పుడు సట్లెజ్ నది రొండు నదుల యొక్క ప్రవాహం ఐంది .

ఇక సట్లెజ్ నది Tibet,లో ని షిప్కి ల అనే చోటపుట్టి , హిమాచల్ ప్రదేశ్ ప్రవేశించి, ఆపై ఇండియాలోని పంజాబ్ లో284 km ప్రవహించి నాకా బియాస్అ నదిని తనలో కలుపుకుంటుంది . ఇప్పుడు ఇది రొండు నదుల ప్రవాహం ఐంది . ఈ రొండు నదుల ప్రవాహము ముందుకు వెళ్లి . పాకిస్తాన్ లో వున్న బహ్వాల్పూర్ Bahawalpur వద్ద - అప్పటికే మూడు నదీ ప్రవాహాలతో వున్న చీనాబ్ నదిలో కలిసి ఒక అఖండ నీటి ప్రవాహాన్ని ఏర్పరుస్తుంది. ఈ అఖండ ప్రవాహాన్ని కలుగ చేసిన Jhelum, Chenab, Ravi, Beas, and సట్లెజ్ నదులు ఐదింటినీ కలిపి Panjnad రివర్స్ అని వ్యవహరిస్తారు . ఇప్పుడు ఈ Panjnad నది వెళ్లి Indus నదిలో కలుస్తుంది .
ఇండస్ నది కుడి చేతి నదీ తీరం వైపు శయోక్ , గిల్గిట్ , హుంజా , కాబుల్ , స్వాట్ , మరియూ గోమల్ .{ Shyok, Gilgit, Hunza, Kabul, Swat, and Gomal.} అనే నదులు వచ్చి కలుస్తాయి .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి .



ABOVE IS IMAGE OF JHELAM RIVER

ఆన్ ది ఇండస్ -04   indusrk 25-12-25

ఇండస్ లేదా సింధు నది   ఎడమ చేతి తీరం వైపున కలిసే పెద్ద ఉప నదుల గురించి ఇంతకు మునుపు చెప్పుకున్నాము. ఇప్పుడు కుడి చేయి తీరం వైపు న వచ్చి కలిసే ఉప నదులగురించి చెప్పుకుందాము .. ఓ నది ఏ దిక్కునుండి ఏ దిక్కుకు పాడుతున్నది అన్న దానితో ప్రమేయం లేకుండా - ఓ నది ప్రవాహం ఎటు పోతున్నదో అటు వైపు మన ముఖం పెట్టినపుడు - కుడి చేయి వైపువున్నది కుడి తీరం ఎడమ చేతి వైపువున్నది ఎడమ తీరం అవుతుంది . నది వంపులు సొంపులు తిరుగుతూ సాగినపుడు - కూడా   తీర ప్రాంతంలో వుండే పట్టణాలని , వూళ్ళని, ప్రాంతాలను గుర్తించటానికి అనుకూలంగా ఉండేందుకు కానూ ఈ పద్ధతి ని అంతర్జాతీయంగా అవలంభిస్తారు .

అదనపు విషయము- నదులలో టైడల్ రివర్స్ లేదా reversing నదులు అనేవి వున్నాయి . టైడల్ రివర్స్ -- సముద్రములో వచ్చే ఆటు పోట్ల మూలంగా ఒకే రోజులో ముందుకు వెనక్కు పారుతాయి . దీనికి ఉదాహరణ -- అమెరికాలోని హడ్సన్ నది . ఈ నది యొక్క 244 km ల ప్రవాహం ప్రతి రోజూ ముందుకు వెనక్కూ పారుతూ ఉంటుంది .

రెవెరిసింగ్ నదులు -- ఇక కంబోడియా దేశంలో Tonle Sap అనే నది వుంది . ఇది సముద్రపు ఆటు పోట్ల వల్ల కాక భూభాగపు పరిస్థితుల దృష్ట్యా సంవత్సరానికి రొండు సారులు చొప్పున వెనక్కు ముందుకు పారుతుంది .ఇది ఎలాగంటే - వర్షా కాలం కాని రోజుల్లో Tonlé Sap Lake అనే చెరువు నీరు ఒక నదీ ప్రవాహం గా మారి పోయి Mekong అనే నదిలో

కలుస్తవి . ఇదే వర్షా కాలంలో అయితే మెకాంగ్ రివర్ కూడా నీటితో నిండి ఆ నది నీరు వెనక్కు పారి Tonle శాప్ నది కుండా వచ్చి మళ్ళా Tonlé Sap Lake ను నింపి వేస్తాయి . ఇలా ఈ నది సంవత్సరానికి రెండుసార్లు ముందుకు వెనక్కు పారుతుంది .

ఇప్పుడు అసలు విషయమైనా ఇండస్ నది గురించి . ఇండస్ నది యొక్క కుడి తీరం లో కలిసే ముఖ్య నదులు { Shyok, Gilgit, Hunza, Swat, Kunnar, Kurram, Gomal, and Kabul rivers} శయోక్ , గిల్గిట్ , హుంజా , స్వాట్ , కున్నారు , కుర్రం , గోమల్ , కాబుల్ నది .

శయోక్ నది జమ్మూ అండ్ కాశ్మీర్ , ఇండియా ,లోని లడఖ్ లోని రిమో గ్లేసియర్ అనే చోటపుట్టి - పాకిస్తాన్ లోని స్కర్దు అనే చోట ఇండస్ నదిలో కలుస్తుంది . ఈ నది కి "ది రివర్ అఫ్ డెత్" అని మరో పేరు . దీని లోని నీటి ప్రవాహం నిమిషాలలోనే పెరుగుతూ,తగ్గుతూ .నిమిషాలలోనే ప్రవాహ వేగము తగ్గుతూ పెరుగుతూ ,"లోతు తక్కువ నది" " ఏమీ ప్రమాదం లేని నది " అని తన పై ప్రయాణించే వారికి నమ్మించి ఆ మరు నిముషంలోనే, ఈ నది వారికి చావును కూడా ఇస్తూ ఉంటుంది , ఈ నది తాను పుట్టిన చోటునుండి 550 km కిందకు పారి నాకా ,Shyok అనే గ్రామం వద్ద ఉన్నట్లు ఉండి వెనక్కి తిరిగి అంటే యూ టర్న్ తీసుకొని - తాను వచ్చిన దారికి సమాంతరంగా ఇంకో దారిలో ప్రవహిస్తూ పాకిస్తాన్ లోకి ప్రవేశిస్తుంది .ఈ "యూ" టర్న్ ఏ దీని స్పెషాలిటీ .

.





Above are the Images of river shayok

ఇండస్ లేదా /సింధు నది మీద -05 indusk 28-12-25

ఇండస్ లేదా సింధు నది కి ఉన్న కుడి తీరం లో కలిసే ముఖ్య నదులు { Shyok, Gilgit, Hunza, Swat, Kunnar, Kurram, Gomal, and Kabul rivers} శయోక్ , గిల్గిట్ , హుంజా , స్వాట్ , కున్నారు , కుర్రం , గోమల్ , కాబుల్ నదులు .

మొదటి ది ఐన శయోక్ Shyok నదిగురించి . "శయోక్" అనే మాటకి కి మృత్యువు అని అర్ధము . ఇది ఇండస్ నదికి అతి ఎక్కువగా నీటిని సమకూర్చే నదులలో మరో ముఖ్యమైన నది . ఇది ఇండియా Ladakh లడఖ్లో ని రిమో గ్లేసియర్ -వద్ద పుట్టి ప్రవహించుకుంటూ వెళ్లి Lakjung అనే చోట నుబ్రా అనే నదిలో కలుస్తుంది . ఈ రెండు నదులూ కలిసి ప్రవహిస్తూ వెళ్లి పాకిస్తాన్ లోని గిల్గిట్ - బలిస్తాన్ అనే ప్రాంతం లో ఇండస్ నదిలో కలుస్తాయి . ఇందులో చెప్పిన నుబ్రా నది సియాచిన్ గ్లేసియర్ లో పుట్టి లడఖ్ కుండా పారుతూ శయోక్ నదిలో కలుస్తుంది .

ఇక రెండోది ఐన Gilgit,గిల్గిట్ నది— శాండూర్ పాస్ అనే చోటునుండి బయలుదేరుతుంది .ఈ నది బయలు దేరిన చోట, కి శాండూర్ Shandur అనే సరస్సు ఈ నదికి నీటిని సమకూరుస్తుంది . ఒక సరస్సు ఒక నదికి కావాల్సినంత నీటిని ఎట్లా సమకూరుస్తుంది ? అందువలన న ఈ సరస్సుకు కావలిసిన నీటిని Ghizar అనే నది అందిస్తుంది.. ఈ గిజార్ నదికి కావాల్సిన నీటిని కరిగిన మంచు అందిస్తుంది . అది చాలదు అన్నట్లు Yasin అనే నది

, Phander అనే ఉప నదులు Ghizar నదికి వచ్చి కలిసి దానికి మరింత నీటిని అందిస్తాయి . ఈ మొత్తము నీరు శాండర్ సరస్సు ద్వారా బయటికి వచ్చి గిల్గిట్ నది అవుతుంది .

ఈ గిల్గిట్ నది బయలు దేరిన చోటు పేరు శాండూర్ పాస్ . శాండూర్ పాస్అనే చోటు హిందూకుష్ -కారకోరం మరియూ హిమాలయాలు కలిసిన చోట ఉంటుంది . Hindu Kush, Karakoram, మరియూ Himalayas--అనే మూడు పర్వతాలు కలిసే చోటుని పామిర్ నాట్ అంటారు . అట్లాగా ఈ నది పామిర్ నాట్ లో ఉద్భవించిన నది కూడా అవుతుంది . హిందూకుష్ కారకోరం హిమాలయ – పర్వతాలు నేటి పాకిస్తాన్ లోని Gilgit-Baltistan అనే చోట ఒక దానితో ఒకటి కలుస్తాయి. ఇదే Gilgit-Baltistan ప్రాంతములో మనం చెప్పుకుంటున్న గిల్గిట్ నది ఇండస్ నది తో కలుస్తుంది . గిల్గిట్ నది ఇండస్ నదిలో కలుస్తున్న Gilgit-Baltistan అనే ప్రాంతం ఎవరికి చెందుతుంది అనే విషయం మీద భారత్ కు పాకిస్తానుకు విభేదాలు వున్నాయి .

Hindu Kush, Karakoram, మరియూ Himalaya పర్వతాలు -Pamir Knot అనే చోట ఒకటిగా కలుస్తాయి అని పైన చెప్పాను . Pamir Knot ని Pamir Mountains అని కూడా అంటారు . పామిర్ నాట్ / ముడి నేటి తజబు కిస్థాన్ దేశంలో ఉంది . హిమా లయపర్వతాలు మొదటినుండీ ఒక సూటి దారిన పడి ముందు కు పోతున్నాయి అనుకుంటే ఈ పామిర్ నాట్ తరువాత అవి కొంచెంగా మలుపు తిరిగి ముందుకు సాగుతాయి .

విషయ పరిజ్ఞనం కోసం గా - పామిర్ నాట్ గురించి మరింత వివరం ఏమిటంటే ?- పామిర్స్ పర్వతము ఒక పెద్ద రింగు/ సున్నా ఆకారంలో ఉంది అనుకుంటే - హిమాలయాలు, కారంకొరమ్ పర్వతాలు ,హిందూకుష్ పర్వతాలు, చైనా నుండి బయలు దేరిన Tien Shan . Altyn టాగ్, Kunlun అనే పర్వతాలు , Kyrgyzstan మరియూ Tajikistan నుండి బయలు దేరిన Alai అనే పర్వతాలు{ వివిధ దిక్కులలోనుండి వచ్చి ఈ రింగులో చిక్కు చిక్కుగా ఒకదానితో ఒకటి గా కలుస్తాయి . మనము కొన్ని దారాలను తీసుకొని వాటి చివళ్లను ఒక్కటిగా ముడి వేస్తే ఎట్లాగా ఉంటుందో ఈ పర్వతాల కలయిక ఎలావుంటుంది . అందువలన దీనిని knaot / పామిర్ నాట్ అంటారు . అనేక దేశాలనుండి బయలు దేరిన పర్వతాలు ఈ పామిర్ నాట్ వద్ద కలుస్తూ ఉండటం తో అసలు ఈ పామిర్ నాట్ ఏదేశానికి చెందుతుంది అనే విష్యం మీద కూడా వివాదాలు వున్నాయి .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి

ఇది 5 వభాగము . దీని 4 వభాగము కోసము indusrk-4 25-12 -25 అని ఇదే ఫేస్బుక్ లో సెర్చ్ చేయటం ద్వారచదవవచ్చు .



.

పామిర్ నాట్ అనే చోట నుండి బయలు దేరిన గిల్గిట్ నది యొక్క చిత్రము


.



Above is image of gilgit river



aabove is Nanga Parbat



Above is The pamir knot

ఇండస్ /సింధు నది మీద -06   29-12-25

ఇండస్ లేదా సింధు నది యొక్క కుడి తీరం లో కలిసే ముఖ్య నదులు { Shyok, Gilgit, Hunza, Swat, Kunnar, Kurram, Gomal, and Kabul rivers} శయోక్ , గిల్గిట్ , హుంజా , స్వాట్ , కున్నారు , కుర్రం , గోమల్ , కాబుల్ నది .

శయోక్ మరియూ Gilgit,గిల్గిట్ నది గురించి ,దీనికి ముందు భాగంలో చెప్పాను . ఇప్పుడు --హుంజా నది గురించి .

ఈ నది కరం కోరం పర్వతాలలో ని మంచునీటి కారణంగా బయలుదేరి పాకిస్తాను లోని హుంజా అనే ప్రాంతంకుండా పయనించి, గిల్గిట్ నదిలో కలిసి - ఇండస్ నదిలోకి వెళ్లి పోతుంది

స్వాట్ --నది నేటి పాకిస్తానులోని హిందూ కుష్ పర్వతాలలో పుట్టి కాబుల్ నదిలో కలుస్తుంది . కాబుల్ నది ఇండస్ నదిలో కలుస్తుంది .ఎంతో అందమైన తీర ప్రాంతాన్ని ఏర్పరిచే ఈ నది తన తన పచ్చదనం తో అనేక జీవులకు ఆవాసాన్ని అట్లాగే తన వరదలతో అనేక జీవులకు స్మశాన భూములను కూడా ఏర్పరుస్తూ ఉంటుంది .

కున్నారు Kunnar నది - ఇదికూడా నేటి పాకిస్తానులో పుట్టి ప్రవహిస్తూ ఝెలం నదిలో కలిసి ఆపై ఇండస్ నదిలోకి వెడుతుంది .పైభూభాగాల్లో కురిసే వర్షాలకు ఈ నది ఒక డ్రైనేజీ వ్యవస్థ లాగా నది పనిచేస్తుంది .ఇండస్ లోయకు ఇండస్ రివర్ వాటర్షెడ్ బేసిన్ లేదా ది ఇండస్ రివర్ డ్రైనేజీ బేసిన్ అని పేరు. నేటి చైనా , ఇండియా , ఆఫ్గనిస్తాన్ , పాకిస్తాన్ లలోని 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్ల వైశాల్యం లోకురిసే వర్షమంతా ఈ ఇండస్ రివర్ వాటర్షెడ్ బేసిను లోకి చేరుతుంది. ఇండస్ వాటర్ షెడ్ అనే మాటను ఇండస్ నది నీటిగురించి చెప్పటానికి - ఇండస్ వాలీ అనే మాటను అక్కడ వర్ధిల్లిన నాగరికత గూర్చి చెప్పటానికి వాడుతారు .

Kurram నది , ఇది ఆఫ్గనిస్తాన్ మరియూ పాకిస్తాను లో కురిసిన వర్షపు నీరుకు వాటర్షెడ్ గా అనగా డ్రైనేజీ లాగా పని చేస్తుంది .ఈ నది Isa Khel అనే ప్రాంతం వద్ద ఇండస్ నదిలో కలుస్తుంది ,

గోమల్ నది- ఇది నేటి ఆఫ్ఘనిస్తాన్ లోపుట్టి పాకిస్తానులోకి ప్రవహించి ఇండస్ నదిలో కలుస్తుంది .

కాబుల్ నది -- ఇది ఆఫ్ఘనిస్తాన్ లో వున్నా Hindu Kush పర్వతాలలో పుట్టి పాకిస్తానులోకి వచ్చి ఇండస్ నదిలో కలుస్తుంది.

ఇక్కడితో ఇండస్ నదిలోకి వచ్చి కలిసే ముఖ్య నదులగురించి చెప్పటం ఐంది . మొత్తము మీద అన్ని నదుల నుండీ వచ్చే నీరుతో ఇండస్ నదిలో దరిదాపు 207 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు చేరుతూ ఉంటుంది.

ఇంత ప్రాముఖ్యం వున్నా మరియూ ఇండియా అన్న పేరుకు మూలకారణమైన ఈ ఇండస్ నది తమకు కావాలని దేశవిభజన సందర్భంగా - ఎవరూ ఎటువంటి పట్టూ పట్టినట్లు చెరిత్రలో లేదు . కానీ భారత దేశ విభజన సందర్భంలో విశేషంగా చేర్చించ బడిన విషయాలలో ఇది కూడా ఒకటి . ఈ నది మూలకం గా తలెత్తే సమస్యలను పరిష్కరించుకోవటానికి 1960 లో " ది ఇండస్ వాటర్స్ ట్రీటీ " అనే ఒప్పందం జరిగింది .

భారత దేశ విభజన సందర్భంగా ఈ ఇండస్ నది పాకిస్తానులోకి వెళ్లి పోతుండటాన్ని అడ్డుకున్న వారు కానీ అడ్డుకోవాలి అనే కోరిక వ్యక్త పరిచిన వారు ఉన్నట్లు గానీ చరిత్రలో కనపడదు . ఈ నది పాకిస్తాను వారికి వెళ్లినాక కలిగిన సమస్యలు చక్క దిద్దటానికి అని ది Indus Waters Treaty - 1960, అనేది వచ్చింది . ఈ ఒప్పందం కింద ఇండస్ , ఝులుమ్ , మరియూ చీనాబ్ నదులు పాకిస్తాన్ వారికి .రావి , బియాస్ , సట్లెజ్) నదులు ఇండియా వారికి చెందుతాయని చెప్పారు

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి



.



Above 2 are the Image of river swat



ABOVE IMAGE IS ABOUT RIVER GOMAL

ఇండస్ నది పైన -07   indusrk 31-12-25

భారత దేశ విభజన సందర్భంగా ఇండస్ నది పాకిస్తానులోకి వెళ్లి పోతుండటాన్ని అడ్డుకున్న వారు కానీ అడ్డు కుంటామని ఉద్యమం చేసిన ట్లు గానీ చరిత్రలో కనపడదు . ఈ నది పాకిస్తాను వారికి వెళ్లినాక కలిగిన సమస్యలు చక్క దిద్దటానికి అని ది Indus Waters Treaty - 1960, అనేది వచ్చింది . ఈ ఒప్పందం కింద ఇండస్ , ఝెలుమ్ , మరియూ చీనాబ్ నదులు పాకిస్తాన్ వారికి – .రావి , బియాస్ , సట్లెజ్ నదులు ఇండియా కి చెందుతాయని చెప్పారు .

ఇండస్ కి ఉపనదులైన   ఝెలుమ్ , చీనాబ్ Chenab, Zaskar, Shyok, Dras, మరియూ Suru అనే నదులు ఇండియా లోని జమ్మూ కాశ్మీర్ లో నుండి పాకిస్తానుకు ప్రవహిస్తూ ఉంటాయి .

పాకిస్తాన్ అంటే మనము పెట్టిన బిక్ష అనే అభిప్రాయము / ఫీలింగ్ అప్పటి కొందరు భారత దేశ రాజకీయ   నాయకులకు ఉండేది . అందువల్ల భారత్ కుండా వెళ్లి ఇండస్ నదిలో కలిసే ఇండస్ ఉపనదుల జలాలపై ఏ మాత్రం పట్టు బిగించినా   పాకిస్తాను తమ్ముళ్లు ను ఇబ్బందులు పెట్టినట్లు అవుతుందనే అనే ప్రేమ కొద్దీ వీరు వ్యవహారాలను నడిపేవారు . ఈ జలాల విషయమై సమర్ధవంతమైన నిర్ణయాలు చేయలేక పోయేవారు . సరిగ్గా దీనికి వ్యతిరేకం అన్నట్లు ఇండియా ద్వారా వచ్చి - ఇండస్ నదిలో కలిసే   జలాలపై - భారత్ ఏమి పట్టు

బిగిస్తుందో ఏమిటో అనే ఆత్రం లేదా ఆందోళన కొద్దీ పాకిస్తాను భారత దేశాన్ని శత్రువుగా చూడటం మొదలు పెట్టింది . అందువల్ల జమ్మూ కాశ్మీర్ తమకే చెందాలి అనే వివాదము లేవదీసి భారత్ తో శత్రుత్వానికి పునాదులు వేసుకుంది .
పహాల్గమ్ అనే చోట ఉగ్రవాదుల దాడి తరువాత - ఏప్రిల్ -2025 లో తాను Indus Waters Treaty - 1960 నుండి వైదొలుగుతున్నట్లు భారత్ ప్రకటించింది . దీని వల్ల పాకిస్తాను యొక్క ఆహార లభ్యత ప్రస్నార్థకంగా మారింది . పాకిస్తాను ఉగ్రవాదానికి వత్తాసు ఇవ్వటం మాని వేస్తే నే ఈ ఇండస్ ఒప్పందాన్ని తాను గౌరవించుతానని భారత్ అన్నది . దీనికి పాకిస్తాను త్రీవ్రంగా స్పందించి - భారత్ తనతో యుద్ధము కోరుకుంటున్నది అని ప్రకటించింది . అంటే తాను ఈ ఇండస్ జలాల కోసము యుద్ధానికి కూడా సిద్దము అని పరోక్షంగా ప్రకటన చేసింది . మొత్తము మీదా ఈ ఇండస్ నది ఇప్పటికీ ఒక ముఖ్య భూమిక పోషిస్తూ నే వున్నది అని మనము తెలుసుకోవాలి .
ఇండస్ నది గురించి చెప్పుకున్నాక ఇప్పుడు ఇండస్ నాగరికత గురించి .-- మానవులు వ్యవసాయం చేయటం అనేది కనిపెట్టినాక - సారవంతమైన ఈ నదీ పరీవాహక ప్రాంతాలలో వ్యవసాయం చేయటానికి అని -క్రీస్తు పూర్వము 7000 నాటికీ కొందరు ఈ ప్రాంతానికి వచ్చారు . ఈ ప్రాంతాన్ని ఇప్పుడు బలోచిస్తాన్ అంటారు, వీరు ఈ నదిని, వ్యవసాయపు ఆహారాన్ని, నమ్ముకొని ఇక్కడనే స్థిరంగా ఉండి పొదలిచారు.
వీరి నాగరికతనే హరప్పన్ , లేదా ఇండస్ లేదా ఇండస్ -సరస్వతి నాగరికత అంటారు. నాగరికత వర్ధిల్లిన ఆనవాళ్లు దొరికిన ప్రాంతాలైన హరప్పా మరియూ మొహంజోదారో పేరు మీద ఈ నాగరికతను హరప్పా నాగరికత అన్నారు . ఇక ఇండస్ వాలీ లో ఇండస్ నది ఒక్కటే కాక మరొక నది కూడా ఉండేదని ఆ నది పేరు సరస్వతి అని తెలుసుకొన్నాక ఈ నాగరికతను ని సరస్వతి నాగరికత అని కూడా పిలిచారు .

ఈ నాగరికత ఒకరి ఆధిపత్యం కిందకాక ఒకరికొకరు సహకరించుకోవటం ఆధారంగా అభివృద్ధి చెందింది .అంటే వీరికొక రాచరిక వ్యవస్థ లేదు అని .

1825, లో చార్లెస్ మాసన్ అనే అయన హరప్పా కట్టడాలను కని నీ పెట్టాడు, కానీ అవి ఏమిటో అర్థం చేసుకోలేక పోయాడు . దయా రామ్ సాహ్ని అనే ఆయన హరప్పా ను , 1921 లోనూ R.D. బనెర్జీ అనే అయన Mohenjo-daro,ను 1922 లో అవి ఏమిటో అర్థం చేసుకున్నారు .) సర్ జాన్ మార్షల్ అనే అయన వీటిని 1924 లో సరిగ్గా గుర్తించి - ఈ నాగరికతలు గురించి ప్రపంచానికి తెలియ చెప్పాడు .

{ సైన్స్ కోసం తప్ప మానవులను భిన్న జాతులు గా గుర్తించటం అనేది నేడు అనైతికం }
మానవ జాతులలో Proto-Australoids, అనే జాతి ఉన్నది ఇప్పటి భారతీయుల రూపానికి మూలము వీరే . వీరు వేటడుతూ తిరిగే సంచార జాతి నుండి స్థిరంగా నివసిస్తూ వ్యయసాయం ద్వారా ఆహారాన్ని పొందే విధానాన్ని ఎంచుకున్నారు . వీరి నుండే భారతీయ ఆర్యులు

-ద్రావిడులు వుద్భవించారు . భారతీయ సంచార జాతులు లో ఇప్పటికీ Proto-Australoids యొక్క డిఎన్ఏ కనపడుతూ ఉంటుంది .
part-8 follows
రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి
ది 7 వభాగము . దీని 6 వభాగము కోసము indusrk-5 29-12 -25 అని ఇదే ఫేస్బుక్ లో సెర్చ్ చేయటం ద్వారచదవవచ్చు.

ఆన్ ది ఇండస్ .08 idusrk 01-01-26

మానవజాతులలో వున్న Proto-Australoids అనే జాతి వారి వలన ఇండియన్లకు తమవైన ముఖాలు లభించాయి అని , అంటే ఇండియన్లు , చైనా ,టిబెట్, నేపాల్ వారి లాంటి ముఖాలు లేకుండా పుట్టుకొచ్చాబు అని - ఇంతకు మునుపు చెప్పుకున్నాము . ఇండస్ వాలీ నాగరికతలో నివసించిన ప్రజలలో Proto-Australoids అతి ముఖ్యులు . వీరి వల్లనే ఇండస్ లోయలో వ్యవసాయ ఆధారిత నాగరికత వర్ధిల్లింది . వీరు ఆహారం కోసం వెదుకులాట తిరుగులాట వంటివి మాని ఆహారం కోసం వ్యవసాయాన్ని చేపట్టారు . అయితే ఆహరం కోసం అన్వేషించే అలవాటును వీరిలో ని అందరూ వదులుకున్నారు అనలేము కదా ?

ఎప్పటిలాగానే ఆహారం కోసం అన్వేషించుకుంటూ తిరిగే తత్వాన్ని వదులుకోలేవారు steppe pastoralists స్టెప్పే - పాస్టోరలిస్ట్స్ అనే మరొక జాతి గా మారారు . steppe .స్టెప్పీ అంటే చెట్లు ఎక్కువగా లేని పచ్చిక మైదానాలు అని . ఆసియ ఖండం లోని పచ్చిక మైదానాలలో వుండే వారిని steppe pastoralists అంటారు . వీరు తమ కోసము పచ్చిక మైదానాలనుండి ఆహారాన్ని సమ కూర్చుకోవటమే తమ జీవన విధానంగా చేసుకున్నవారు . వీరు పశువులను , గొర్రెలను మేకలను పెంచుతూ వాటి పాలు మాంసము ఆహారంగా తీసుకుంటూ వాటి మేత కోసం -. పచ్చిక బయళ్లలో సంచరించే వారు . పశువుల మందలను నిత్య జీవితంలోని ఓ భాగం కిందకు మార్చింది వీరే . వీరు గుర్రాలను మచ్చిక చేసుకోవటం దాని మీద ప్రయాణించటం నేర్చుకున్నారు .వీరి ఈ గుర్రపు ప్రయాణపు విధానము ఆ తరువాత ఆసియా ఖండమంతా ఆదరణ పొందింది . వీరు ఇండస్ వ్యాలీ లోని Proto-Australoids కలిసి కొంత కాలం పాటు జీవనం చేసినాక - తమ ఆవాసభూములైన పచ్చిక మైదానాల దృష్ట్యా తమకు అనువైన వైన కొన్ని సంస్కృతీ సంప్రదాయాలను ఏర్పరుచుకున్నారు.

చివరికి ఈ steppe pastoralists . Yamnaya యామ్నాయ Scythians, స్కిథియాన్స్ , Huns,హున్స్ మరియూ మాంగోల్స్ .అనే జాతులకు మూల పురుషులు అయ్యారు . . హున్స్ మరియూ మంగోలియన్లు ఇండస్ వాలీ జనులకు సమకాలీనులు కాదు. అందువల్ల వారి వివరం చెప్పటం లేదు .

ఇండస్ వాలీ సంస్కృతి క్రీస్తు పూర్వము 3300 - 1300 మధ్య లోనిది. ఇక Yamnaya అనే ప్రజల సంస్కృతి క్రీస్తు పూర్వము 3300 నుండి 2600 మధ్యలోనిది ,Scythian అనే ప్రజల సంస్కృతి క్రీస్తు పూర్వం 800-900 నుండీ క్రీస్తుపూర్వం 300 మధ్యది .

స్టెప్పే - పాస్టోరలిస్ట్స్ లోని Yamnaya యామ్నాయ సంస్కృతికి చెందిన ప్రజలు పశుపోషణకు ప్రారంభకులు అంటే వాటిని మేతకు వదలకుండా వాటితో పాటు తాము తిరగకుండా పశువులను ఒక దెగ్గరే ఉంచి - మేతను వాటికి అందించి పెంచినవారు . వీరు మానవుల మృత శరీరాలను నేలలో కప్పి పెట్టటం కూడా చేసారు .ఇది కూడా నాగరికతలోని ఒక మెట్టు . Proto-Australoids భారతీయ భాషలకు సృష్టి కర్తలైతే- (ఇండస్ వ్యాలీ వారికి ఒక లిపి వున్నది కానీ అది సంస్కృతము అని నిర్ధారణ కాలేదు } వారి భాషను వివిధ రూపాలలో ఆసియా ఖండము అంతటా వ్యాప్తి చేసింది ఈ యామ్నాయ జాతి ప్రజలే. వీరు ఆచరించిన మతము లో ఆకాశమే పెద్ద దేవుడు.ఆకాశములోకి వెళ్లిన మృతులు చిన్న దేవుళ్ళు .చని పోయిన పెద్దలు ఆకాశం లో ఉంటారన్న ఆలోచనతో - వారిని కనుగునేందుకు వీరు పడిన ఆరాటమే .. ఖగోళ విషయాలపై మానవుల ఆసక్తికి ఆపై ఖగోళల శాస్త్ర పునాదులకు మొదలు . వీరు కాలక్రమేణా కొంత సంచార జీవితము, కొంత స్థిర జీవితము అవలంభించారు . వీరు ఇండస్ వాలీ లో స్థిరపడలేదు . ఈ తెగ ప్రజలు ఈనాటి యుక్రెయిన్ , రష్యా , మోల్డోవా , రోమానియా , మరియూ Kazakhstan వైపుకు వెళ్లి అక్కడ స్థిరపడ్డారు . . వీరి డిఎన్ఏ తో వున్నవారు ఇప్పటికీ వున్నారు.

Yamnaya యామ్నాయ సంస్కృతిలోనుండి Scythian అనే సంస్కృతికి చెందిన ప్రజలు వచ్చారు - వీరు ప్రకృతి ఏ అతిపెద్ద దేముడు అని , నిప్పు ఒక దేవత అని . { పొయ్యి ఒక దేవత/ ఈ పొయ్యి ఏ క్రమముగా హోమము లాగా రూపము తీసుకుంది } {. నిన్న మొన్నటి వరకూ మన ఇండ్లలో వున్నా కట్టెల పొయ్యి ఒక హోమము లాంటిది కాదనవచ్చునా ?} Scythian - ఆకాశాన్ని కూడా పూజించారు . వీరు సైనికులు సేవకులు పూజారులు అనే వర్గాలను ఏర్పరుచుకున్నారు . నిప్పు దేవతతో పాటు

పురుషుడు గా వున్నా దేముడిని కూడా వీరే ఊహించారు .ఇలా ఉండగా గ్రీకు వారు ఈ Scythian అనే సంస్కృతికి చెందిన ప్రజలు వుండే ప్రాంతాలకు రావటం జరిగింది . గ్రీకు వారు వీరు సృష్టించిన దేవుళ్లను తమ దేముళ్ళుగా మార్చుకున్నారు . ఇట్లా గ్రీకు వారికి పురుష దేముళ్ళు పరిచయం అయ్యారు . ఎదో ఒక సమయంలో గ్రీకులు ఇండస్ వాలీకి దారులు కనుక్కొని ఉంచినందునే ఆ తరువాత ఆ తరువాత అలెగ్జాండర్ వంటివారు భారత ఖండం వైపు ధ్రుష్టి పెట్టగలిగి ఇక్కడికి దాకా రా గలిగారు. దారియే లేక పోతే ఆ వూరే ఉందని తెలియదు గదా? అట్లాగన్న మాట . Scythians జాతి ప్రజలు కూడా క్రమంగా స్థిరని వాసం ఏర్పరుచుకుంటూ , మోడరన్ -డే యుక్రెయిన్ మరియూ సథరన్ రష్యా మరియూ అజర్బైజాన్ ప్రాంతాలలో స్థిర పడి క్రమేణా అక్కడ రాజ్యాలను ఏర్పరిచారు . వీరిలో ఇండస్ వాలీ కి మరలా వచ్చి లో స్థిరపడిన వారున్నారు. వారిని Indo-Scythians అంటారు . వీరు క్రమంగా నార్తర్న్ ఇండియా భూభాగాలలోకి విస్తరించారు . భారత దేశంలో కూడా రాజ్యాలు ఏర్పాటు చేశారు .వీరిలో Taxila లేదా తక్షశిల ను రాజధానిగా చేసుకొని పాలించిన వారు , గాంధార రాజ్యాన్ని ఏర్పరిచిన వారు గా గుర్తుంచుకో దగ్గ వారు .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

ఆన్ ది ఇండస్ .09 04-01-26

ఇంతకు మునుపు వ్యాసం లో –ఇండస్ వాలీలో Proto-Australoid అనే జాతి ప్రజలు ఎక్కువగా స్థిరపడ్డారు అని . వీరి వల్లనే భారతీయులకు - చైనా వంటి వారి ముఖాలు కాకుండా భారతీయుల పైన ముఖాలు లభించాయి అని చెప్పాను . Proto-Australoid అనే జాతి ప్రజలు ఇండస్ వాలీలో స్థిర నివాసం ఉంటూ – తమ నాగరికతా అభివృద్ధి పైనే ధ్రుష్టి పెట్టుతూ – ఇండస్ వాలీ లోకి ప్రవేశిస్తూ నిష్క్రమిస్తూ వున్న వేరు వేరు జాతి ప్రజల సంస్కృతీ సంప్రదాయాలలో నుండి మేలైన వాటిని తాము స్వీకరించి అనుసరిస్తూ వచ్చారు . ఇండస్ లేదా సింధు/ హిందు నది తీరాలలో నివసించే ఈ ప్రజలు హిందువులు అని వ్యవహరింప బడినారు కాబట్టి వీరు అనుసరించిన సంస్కృతీ సంప్రదాయాలే హిందూ మతము అయ్యింది . అనేక జాతి ప్రజల సంస్కృతీ సంప్రదాయాలలో మేలైన వాటిని తాము అనుసరించారు కాబట్టి హిందువులు మత విశ్వాసాల దృష్ట్యా విశాల దృక్పధం కల వారైనారు . వేరు వేరు మతాలను నమ్మకాలను ఆదరించగలిగారు -- నేటికీ ఆదరించ గలుగుతున్నారు.

ఇండస్ వాలీ హిందువులు అనేక నమ్మకాలతో పాటు animism అనిమిజం అనే దానిని కూడా వృద్ధి చేసుకుంటూ వచ్చారు ."అనిమిజం" అంటే - మనుషులకు వున్నట్లే చెట్టు కు

పుట్టకు రాయికి రప్పకి అన్నింటికీ ఆత్మ అనేది ఉంటుంది అని చెప్పే తత్త్వం . ఈ కారణంగా హిందూ సంస్కృతిలో భాగంగా అనేక పురాణపు కధలు పుట్టాయి . హిందూయిజం తొలినాళ్లలో వున్నపుడు - ప్రతిదీ దేముని యొక్క సృష్టి {మనసులోని ఫీలింగులతో సహా } యేనని - కాబట్టి సృష్టిలోని దేనిని పూజిస్తూ వెళ్లినా అది చివరికి దేముని దగ్గరికే దారి చూపిస్తుందని ఈ అనిమిజం చెప్పింది . ఇది భిన్న రూపాల దేముళ్ళకు రాతి రూపాలను ఇచ్చింది . రాతిలో దేముడు లేడు అనుకున్నపుడు కూడా , రాయి దేముని సృష్టియే కాబట్టి దానికి పూజలు చేయటం ద్వారా దేముని కనుగొనవచ్చు అన్నట్లు భావించబడింది . రాతిలో వచ్చిన మొదటి దేవుడు శివలింగము .ఇండస్ వాలీ వారు పశుపతి అనే పేరున శివుడిని అర్చించారు . వీరు విష్ణువు ను భావించినట్లు గానీ పూజించినట్లు గానీ పురావస్తు ఆధారాలు దొరకలేదు .పశుపతినాధుడు /శివుని బొమ్మని చూపే రాతి పలక ఇండస్ వాలీ లోని మొహంజదారో నాగరికత నుండి కనుగొన బడింది . అప్పటిలో శివుడే ప్రధమ దేముడు . 1920 లో హరప్పా లో జరిపిన త్రవ్వకాలలో శివలింగాన్ని పోలిన ఆకృతులు లభించాయి . వీటి ఫొటోలు ఇంటర్నెట్ లో లభ్యం కూడా అవుతున్నాయి .

ఇండస్ వాలీ సివిలిజషన్ కి చెందిన దేవత యొక్క పేరు మదర్ గాడ్ లేదా , మాతృ దేవి – అనగా సంతాన ము కావలెనని కోరిక కల స్త్రీ ఏ దేవత అని . స్త్రీ గర్భము ధరించి ప్రసవించే వరకూ అనేక సమయాలలో , మృత్యువును ఎదుర్కోవటానికి ఇష్ట పడిన స్వభావము కలది అని మరియూ , తన సంతతిని పెంచటం లో - అంకితమైన స్వభావము కలది అని - వీరు స్త్రీని మాతృదేవతను చేసి పూజించారు . ఈమె అనగా స్త్రీ పశుపతి నాధుడు అనే దేమునితో పాటు సమ స్తానం పొందింది. కొన్ని సార్లు వీరు స్త్రీ ని పులితో పాటు కలిపి చూపినందువలన - స్త్రీ మరియూ పులి కలిసిన రూపాన్ని Tiger-goddess అని పిలుస్తారు .ఈ T iger-goddess ఏ నేటి దుర్గా లేదా కాళీ దేవతకు తొలిరూపము . ఈ నాగరికత లో ఈమె శివుని యొక్క అర్ధాంగి కాదు .
వీరు tiger-ని goddess పక్కన చూపాలని ఎందుకు ఎంచుకున్నారు అంటే ? - పులి అనేది స్త్రీయొక్క శక్తిని ,స్త్రీ లో కల అన్ని స్వభావాలను, ప్రకృతులనూ తనలో ప్రతిఫలిస్తుంది అన్న ఆలోచన కొద్దీ పులిని దేవత పక్కన చేర్చారు . మానవులకు హానిచేసే అన్ని వన్య మృగాల ను అదుపు చేయగల శక్తీ కూడా పులికి మాత్రమే కలదు అనే ఉద్దేశ్యంతో స్త్రీని పులిని కలిపి ఆరాధించారు. నిజంగానే పులికి సింహానికి ఏదన్నా వివాదము వస్తే సింహమే వెనుకంజ వేస్తుంది . పులికి తనకు దొరికిన వాతావరణములో సర్దుకు పోవ గుణము వున్నది . ఈ సర్దుకో పోయే గుణము లేనిదే స్త్రీ నిష్ప్రయోజనం . అందువలన అంటే సర్దుకో పోయే గుణానికి స్త్రీ అధిపతి ఐ వుంది అని చెప్పటానికి - గానూ స్త్రీకి పక్కన పులిని సమకూర్చి ఆమెను ఆరాధించారు . గ్రీకు వారు కూడా క్రూర జంతువులను అదుపు చేసే ఒక దేవతను ఊహించారు . ఆమె పేరు goddess అర్తెమిస్ .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్

అమరావతి .


శివ లింగఇన్ ఇండస్ వాలీ



ఆన్ ది ఇండస్ -10 06 -01-26

సింధు నది తీర వాసులు హిందూ అయ్యారు . సింధుకు కల మరొక పేరైన ఇండస్ నది అనే పేరు వలన హిందువులు ఇండియన్లు అయ్యారు . అయితే ఈ సింధూ నది తీర వాసులనుండే అంటే ఆనాటి ఇండస్ నాగరికతా వాసులనుండే బ్రాహ్మణా అనే వర్గము రూపొందిందా అనే నా సందేహాలు ఉంటాయి .దీనికి నా వివరణ ఏమిటంటే, బ్రాహ్మిన్స్ అనే వారు ఇండస్ వాలీ నాగరికత నుండి ఉద్భవించలేదు . ఇండస్ వాలీకి వచ్చి పోతూ వుండే యూరోపు మరియూ ఆసియ ఖండాలకు చెందిన సంచార జాతులు {steppe పాస్టోరలిస్ట్స్} మరియూ ఇండస్ వాలీలోనే ఉంటూ వున్నా వేరు వేరు జాతుల మధ్య ఏర్పడిన సంభంద భాంధావ్యాల వలన బ్రాహ్మణులూ అనే తెగ రూపొందారు . ఇలా అని ఇండస్ వాలీలో దొరికిన పురాతన ఆధారాల వల్ల నిర్ధారణ కు వచ్చారు . పచ్చిక బయళ్లలో సంచార జీవితం గడిపే స్టెప్పీ

పాస్టోరలిస్ట్స్ అనే వారి డిఎన్ఏ ఇండస్ వ్యాలీ వారి లో కనపడలేదు కానీ - ఆ డిఎన్ఏ నేటి బ్రాహ్మలలో కనపడటం వల్ల ఇట్లా నిర్ధారణకు వచ్చారు .

ఇక సంస్కృత భాష కూడా ఇండస్ వాసుల సృష్టి యేనా ? అని నేను ఈ వ్యాసాలు రాస్తుండగా చదివిన ఒక సోదరి అడిగారు .   దీని గురించి వివరము ఏమిటంటే - ఇండస్ వాసులు ఒక లిపిని కలిగి వున్నారు కానీ దానిని అర్థం చేసుకున్న వారు ఇప్పటి వరకూ లేరు . వీరి లిపిని Harappan language అనే పేరున గుర్తిస్తారు . ఇంకొంచెం వివరంగా ఏమిటంటే -సంస్కృత భాషకు పునాది వంటి భాష ఒకటి వున్నది అని ఊహనుంచి , దానిని Proto-Indo-European భాష అని పిలిచారు . దీనికి రుజువులు ఏమీ లేవు . కేవలం తర్కాన్ని బట్టి ఊహించారు . ఇందులోని proto అన్న మాటకు "అతి మొదటిది " అని అర్థం .
ఈ భాష ఒక చెరుకు గడ వంటిది అనుకుంటే - ప్రతి కణుపు నుండి వేరే చెరుకు గడ కు కావాల్సిన మొలక వచ్చినట్లు - ఈ భాష నుండి ఏ అనేక భాషలు ఎదిగాయి. దీనినుండి   సంస్కృతము , రష్యన్ { జర్మన్ , Balto-Slavic, Indo-Iranian, Italic, Celtic, Hellenic (Greek), Armenian, Albanian, అనే భాషలు వచ్చాయి .ఇట్లా చూసినపుడు సంస్కృత ము మూల భాషగా ఇతర భాషలు ఏర్పడలేదని - సంస్కృతానికి మూలము ఐన భాష ఏ ఇతర భాషకు కూడా మూలభాషగా ఉండటం వల్ల   సంస్కృతం లో వున్న లాంటి పదాలే ఇతర భాషలలో కూడా ఉంటూ ఉన్నాయని మనము గ్రహించవచ్చు Proto-Indo-European భాష"The Pontic-Caspian Steppe" అనే చోట నివసించే వారి వలన ఉద్భ వించిందని భాషా శాస్త్ర వేత్తలు అందరూ నమ్ము తారు. సమర్ధిస్తారు .
సంస్కృతము అంటే సంస్కరించబడిన భాషా అనే అర్థం ఉందని అందరూ ఒప్పుకుంటారు . ఇది ఏ భాష సంస్కరింపబడి సంస్కృతం గా మారింది అంటే అది Proto- Indo- European అనే   భాషనుండి తేటబడి స్కరింపబడినదని నమ్మటానికి వీలు ఉంది .

ఇండస్ నది మరియూ దాని ఉపనదులుఅన్నీ కలిసి అనంతమైన జల వాహినిని ఇండస్ వ్యాలీ ప్రజలకు అందిస్తూ వున్నది కదా ? ఈ నీరు   వల్ల అద్భుతమైన పంటలు పండటమే కాకుండా - వరదలు వచ్చి ఒకే సారి గా అనేక మంది ప్రజలు ఆ వరదలలో తుడిచి పెట్టుకు పోవటం కూడా ఉండేది . స్వర్గము లాంటి భూమి ని ఇచ్చిన నదులు నరకం వంటి సేలను కూడా ఇచ్చాయి . దీనిని బట్టి స్వర్గము దాన్ని కాదంటే నరకము ఉంటాయి అనే భావన ఆరోజులలో వచ్చింది . ఈ రెండు పరిస్థితులూ లేనిదే త్రిశంకు స్వర్గము . స్వర్గము మరియూ నరకానికి మధ్య మరొక లోకము వున్నదని భారతీయులతో పాటు ఇతరులకు కూడా వూహ లున్నాయి . క్రిస్టియానిటీలో   Purgatory మరియూ Limbo అనే పేరుమీదన , ఇస్లాంలో A'raf అనే పేరుతో ఈ ఊహలు వున్నాయి .

"స్వర్గము నా చేతుల్లో లేదు , కానీ త్రిశంకు స్వర్గము వంటిది మాత్రము నా చేతుల్లో వున్నది - కావాలంటే రండి మిమ్మల్ని అక్కడికి పంపిస్తాను "అనే స్వామీజీలు – "త్రిశంకు స్వర్గము ఇప్పించగల వారు ఎక్కడున్నారా ? అని అన్వేషించే వారు ఇప్పటివరకూ ప్రజలలో రానందుకు   మనము ఎంతో సంతోషించాలి అని నా సొంత అభిప్రాయము .

ఇక ఎంతో విధ్వంసాన్నీ కలుగ చేసే మొత్తము ఇండస్ నదీ   జలాలను అదుపు చేయగల దేవత ఒకరు వుండాలని ఇండస్ వాసులు వూహించలేదా ? అంటే ఊహించారు . ఆమె పేరు సరస్వతి . ఈ ఇండస్ నదుల సమూహంలో సరస్వతి అనే ఒక నది ఉండేదని అది 1900 BCE, నాటికి ఎండి పోయిందని భావిస్తారు . ఆ నది పేరున ఈ దేవత వెలసింది .

{వీరి దృష్టికోణంలో మొత్తము సృష్టికి ఒక దేవత ఉండగా - సమృద్ధి ఐన పంటలకు ఒక దేవత వున్నది - నీటి కారణంగా ఆ పంటలు పాడు కాకుండా   ఆ నీటిని అదుపు చేసే మరొక దేవత వున్నది .} సరస్వతి యే కాకా,   సింధూ దేవి పేరున మరొక నదీ దేవత కూడా ఆరాధించబడింది .{ మొత్తము ఇండస్ జలాలకు సరస్వతి దేవత కాగా అచ్చము సింధు నది జలాలకు సింధూ దేవి దేవత.   మదర్ గాడెస్ దుర్గ యొక్క రూపము ను ఏనుగు మీద అధిష్టించినట్లు చూపితే ఆమె సింధూ దేవి   . ఈదేవత తరువాత రోజులలో కనిపించదు . ఋగ్వేదంలో సింధు నది అనేది పురుషుడు గా వర్ణించబడటము వల్ల ఈ దేవత అంతర్ధానమై పోయింది   . .

పైన పేర్కొన్న విధంగా మొత్తము ఇండస్ జలాలను అదుపు చేయుటకు ఏర్పడ్డ దేవత సరస్వతి కదా ? ఈమె ఇప్పటి మన సరస్వతీ దేవికి సమాంతర పోలికలతో ఉండేది . ఈ సరస్వతి రూపమే సమస్త నదీ   నది జలాల పై దేవత గా చూపబడింది . సరస్వతీ నది ఇండస్ వాలీ నాగరికతకు ఎంతో మరెంతో ఎంతో దోహద పడి   నది అన్న కృతజ్ఞత తో ఆమెకు సమస్త నదీ జలాలపై ఆధిపత్యం ఓసిగారు నదీ దేవత సరస్వతి ఏ కాలక్రమేణా చదువుల తల్లి సరస్వతిగా మారింది .

నదీ దేవి సరస్వతిసరస్వతి - విద్యా దేవి సరస్వతి గా మారటం గురించి దీని తరువాత ఉంటుంది.

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి


GODDESS OF RIVER SINDHU


RIVER GODESS SINDHU

ఆన్ ది ఇండస్ -11 indusrk11 09-01-26

దీనికి ముందు భాగం లో "సరస్వతి" అనే నదీ దేవతను ఊహించారు అని చెప్పటం జరిగింది .- దీనిని గురించి మరింత వివరణ —-

ఇండస్ నాగరికత క్రీస్తు పూర్వము 3300 BCE to 1300 BCE, నాటిది అని అంచనా . సరస్వతి నది క్రీస్తు పూర్వము 5000-3000మధ్య న క్రమంగా అదృశ్యం అయిపోయింది . ఈ నది అదృశ్యం అయ్యే ప్రక్రియ కొన్ని శతాబ్దాల కాలం పాటు కొనసాగింది . ఋగ్వేద కాలము నాటికి ఈ నది పూర్తిగా అదృశ్యం కాలేదు గానీ - నీరు ముందుకు పారకుండా మడుగులు గా ఏర్పడటం -నదీ ప్రవాహమార్గం ఇసుక పర్రలుగా మారటం జరిగి వుంది .

సరస్వతి నది తమ జీవన విధానానికి కల్పించిన మేలు కు కృతజ్ఞతగా సరస్వతిని నదులపై అధిదేవతగా చేసి , అదృశ్యం ఐ పోతున్న ఈ నదికి ఒక శాశ్వత కీర్తి ని కల్పించాలన్న ఉద్దేశ్యం తో ఆమె నీటిని అదుపు చేయగల అన్ని శక్తులను కలిగి న దేవతగా చేశారు . నీటిని స్వచ్ఛంగా ఉంచి త్రాగు నీటి అవసరాలకు - నీటిని పోషక పదార్థాలతో నింపి సాగు నీటి అవసరాలకు తగ్గట్టు ఉంచటం వంటివి నీటిని అదుపు చేయటం లోని భాగాలే .

ఇట్లాగా - సరస్వతి నదిని ఇండస్ వాలీ లోకి వచ్చే అనేక నదుల జలాలను అదుపు చేయగల నదీ దేవత గా మారింది . . కేవలం సింధు నది యొక్క జలాల ను మాత్రమే అదుపు చేయుటకు ఏనుగు పైన ఆసీనురాలైన దుర్గాదేవి రూపము వంటి - సింధు దేవి అనే పేరున వూహించబడినది . ఈ ఇద్దరిలో సరస్వతి కె ఎక్కువ భాద్యతలు/ నదులు అప్పచెప్పటం అనేది - ఇండస్ నాగిరికతా వాసులకు సరస్వతి నది మీద కల ప్రేమని కృతజ్ఞతా భావాన్ని తెలియ పరుస్తుంది.

సరస్వతీ నది – ఇండస్/సింధు నది తో సంభందం లేని ,నది . ఎప్పుడూ ఎక్కడా ఇండస్ నదికి కలవని స్వతంత్రమైన నది . ఇప్పటికి దరిదాపు 3500 సంవత్సరాల క్రితమే ఎండిపోయి అంతర్ధానం అయిపోయిన కారణంగా ఈ నది యొక్క ప్రయాణ మార్గము గురించి ఊహలే కానీ యదార్ధాలు లేవు . ఇదొక స్వతంత్రమైన నది గా ఇండస్ మరియూ గంగా నదుల మధ్య ప్రవహిస్తూ ఉండేది అని చరిత్రకాలు ఊహించారు . రిగ్వేదము ఈ నది నేటి కాలపు సట్లెజ్ మరియూ యమునా నదుల మధ్య ప్రవహిస్తున్నట్లు గ్రహించటానికి వీలైన వర్ణన చేసింది.. వేదాలలో దీనికి గంగకన్నా ఎక్కువ ప్రాముఖ్యత ను ఇచ్చారు . ఋగ్వేదము లో .సరస్వతి నదిని "best of mothers, best of rivers, best of goddesses" అన్నట్లు వర్ణించారు . నదీ జలాలకు కు వున్న -స్వచ్చత ను బట్టి - నీరు పంటలకు అందచేసే పోషక శక్తిని బట్టి నదీ దేవతగా సరస్వతి అత్యంత గొప్ప పూజలు అందుకో దగ్గ దేవత అని పేర్కొన్నారు .

ఇండస్ వాలీ లో జరిపిన త్రవ్వకాలలో బయటపడిన కట్టడాలలో కొన్ని – ఒకప్పటి సరస్వతి నది యొక్క ఒడ్డున వెలిసిన నాగరికతకు చెందిన పట్టణాలు కూడా ఉన్నాయని భావిస్తారు . ఇండస్/సింధు నది మీద ఎక్కువగా ఆధార పడి అభివృద్ధి చెందిన పట్టణాలలో మొహంజదారో ముఖ్యమైనది కాగా , సరస్వతి నది పై ఎక్కువగానూ సింధు నదిపై తక్కువగానూ ఆధారపడి అభివృద్ధి చెందిన నాగరికత హరప్పా నాగరికత. ఇందువల్ల "ఇండస్ నాగరికత" అన్నపుడు అందులో ఇండస్ మరియూ సరస్వతి నదుల రొండింటి కి చెందిన నాగరికతల గురించి ఉంటుంది . ఇక కేవలము సరస్వతీ నదీ తీరానమాత్రమే అభి వృద్ధి చెందిన నాగరికత గురించి చెప్తున్నాము అని చెప్పవలిసి వచ్చినపుడు " ది ఇండస్ -సరస్వతి సివిలిజషన్" ,అని చెపుతారు .

ఇప్పటికి ఓ 3500 సంవత్సరాల క్రింద అనుకుందాము - - వాతావరణంలో వచ్చిన మార్పుల కారణం గా సరస్వతీ నది తీర భూములపై కురిసే వర్షము తగ్గి పోయి నది పలుచ బడి పోయింది . దీని తరువాత భూకంపాల వంటి వాటివల్ల - భూమి పై భాగాల్లో మార్పులు జరిగి -ఈ సరస్వతీ నదికి ఉపనదులుగా ఉండి దానికి నీరు అందిస్తూ వున్న యమునా మరియూ సట్లెజ్ నదులు తమ ప్రవాహ దిక్కులు మార్చుకున్నాయి . దీని వలన ఈ రెండు నదులూ వచ్చి కలిసినపుడు కలిగే ప్రవాహ వేగం /ముందుకు కదిలే శక్తి సరస్వతీ నదికి లేకుండా పోయింది . పారే శక్తీ లేని సరస్వతీ నది నీరు నేలలోకి ఇంకి పోయి నది పూర్తిగా కనుమరుగై పోయింది .

ఇ. తమ పెద్దలు పుట్టిన భూమి సరస్వతి నదీ తీరము లోనిది అని చెప్పుకునే వారు ఇప్పటికీ వున్నారు . వారిని సరస్వతి బ్రాహ్మిన్స్ అంటారు . సరస్వతీ నది ఎండి పోయినాక వీరు ముందుగా నార్త్ ఇండియా లోకి ప్రవేశించారు .

ఇండస్ వాలీ కి చెందిన వారు గానీ, సరస్వతీ నాగరికత లో జీవించిన వారు కానీ వేదాలకు సృష్టికర్తలు కారు . ఇండస్ మరియూ సరస్వతి వాలీ నుండి, బాటకి వచ్చిన వారి వారసులు వేదాలు సృష్టించారు . వేదాలలో ప్రస్తావించబడిన అనేక విషయాలు సరస్వతీ మరియు ఇండస్ నాగరికతకు చెందిన విషయాలు అని భావిస్తారు . వేదాలు సృష్టి ఐన కాలాన్ని Vedic పీరియడ్ గా పేర్కొంటారు .

సరస్వతి అనే పేరు గల ఒక నదీ దేవతను సృష్టి చేసుకున్నారు కదా ? . ఆమెకు మరింత గౌరవము ఇవ్వటం కోసం ఈమెను ఆధ్యాత్మిక జీవితానికి కూడా అనుసంధానించుకున్నారు .అంటే ఈమెను ఆధ్యాత్మిక గ్న్యానానికి కూడా అధిపతిని చేశారు . అప్పటికి “వాగ్దేవి” అనే మాటలపై దేవత వున్నది . . అప్పటికే అంతర్ధానమై పోయిన సరస్వతి నది పట్ల భక్తితో వాగ్దేవిని సరస్వతి అనే పేరుతో కూడా పిలిచారు . వాగ్దేవి సరస్వతి అయినాక , ఆమెకు వాక్కు, వాక్కు వల్ల వెల్లడైయ్యే జ్ఞ్యానము , సంభాషించటం , సంగీతము -మీద ఆధిపత్యం ఇచ్చారు . క్రమంగా మానవులు తమ ప్రతిభా పాటవాలు చూపటానికి అవకాశము వున్న అన్ని విద్యలపై ఈమెకు ఆధిపత్యం ఇచ్చారు .అయితే ఈమె నదీ దేవత గా వున్నపుడు ఈమెకు వున్నవి అని చెప్పిన మహిమలు ఆమెకు లేకుండా పోయినట్టు ఎప్పుడూ భావించలేదు .

పై విషయాన్ని -అంటే నదీ దేవి ఐన స్వరస్వతి తన మొదటి శక్తుల ను కోల్పోకుండానే - విద్యలకు కూడా అధిపతి ఐంది అని చెప్పటం కోసం ఈ కింది పురాణ కథను సృష్టి చేశారు .

ఆ పౌరాణిక కథ ఏమిటో చూద్దాము –

-- బ్రహ్మ ఓ యజ్ఞము తల పెట్టాడు . దేనినైనా శుద్ధి లేదా స్వచ్ఛపరచ గల శక్తీ వున్నా దేవత సరస్వతీ దేవత ఏ కాబట్టి - యజ్ఞ భూమిని పవిత్రం చేయటం కోసం, అని ఆమె యజ్ఞము వద్దకు పిలిపింప బడింది . { ఇప్పటి వరకూ సరస్వతి ఒక నదీ దేవత } బ్రహ్మ సరస్వతి యొక్క వ్యామోహంలో పడ్డాడు . దీనికి శివుడు కోపంచి బ్రహ్మకు కల ఐదు తలలో ఒక తల తొలిగించి వేసాడు . ఏమైనా కానీ యజ్ఞము చేసే వారికి భార్య వుండవలిసినదే కాబట్టి - దేవతలు పూనుకొని సరస్వతి ని బ్రహ్మకే ఇచ్చి వివాహం చేశారు . లోక కల్యాణ దృష్టితో ఆ వివాహానికి దయతో అంగీకరించినందుకు గానూ , దేవతలు , సరస్వతి కి విద్యలు మరియి కళలపై ఆధిపత్యం కూడా బహుమానాలుగా ఇచ్చారు { ఇప్పుడు సరస్వతి నదులతో పాటు సకల విద్యాలపై కూడా దేవత ఐంది } .

సరస్వతీ దేవి బ్రహ్మ యొక్క భార్యగా మారటానికన్నా ముందే ఆమె కడు స్వాతంత్రము గల దేవత అని చెప్పటానికి గానూ సరస్వతిని ఒంటరిగా అర్చించటం - చిత్రించటం ఆచరణలోకి వచ్చింది . సరస్వతీ దేవిని చిత్రించిన రాజా రవివర్మ గారు ఈ ప్రకారంగానే సరస్వతిని చిత్రించారు . పార్వతీ పరమేశ్వరులకు , లక్ష్మీ నారాయణులకు కలిపి పూజలు జరిపినట్లు - బ్రహ్మ సరస్వతుల పూజలు లేనిది ఇందుకే . ఇంకొకటి ఏమిటంటే దుర్గ లేదా లక్ష్మి వంటి దేవతలు ఒంటరిగా చిత్రించబడినా , లేదా వారి విగ్రహాలు ఒంటరిగా ఉండి కనిపించినా - వారు తమ భర్త అనుమతి లేకనే కడు స్వతంత్రంగా వరప్రదానం చేయగల వారు అని అర్ధము . దీని ప్రకారము మనము తిరుపతి - అలివేలు మంగా పురము - విజయవాడ దుర్గమ్మ - మల్లేశ్వర స్వామీ యొక్క గుడులు వేరు వేరుగా ఉండటం ఏమిటో గ్రహించ వచ్చు . -

ఇక సరస్వతి ఒక నదిగా స్వతంత్ర ప్రవాహముకలది , కాబట్టి విద్యల దేవతగా సరస్వతి కూడా కడు సర్వస్వతంత్ర మైన మనస్సు /బుద్ది కలది . పెళ్లి తరువాత కూడా ఆమె అదే సర్వస్వతంత్ర త కలిగి వున్నది. అనగా భర్త అనుమతి దేనికీ అవసరం లేదు . ఈ స్వతంత్ర ప్రతిపత్తి కొద్దీ నే , బ్రహ్మ మన నుదుట రాయని చదువును / జ్ఞానాన్ని సరస్వతి ని ఉపాసించటం ద్వారా పొంద గలుగుతాము అని చెప్పారు . దీనికి –ఉదాహరణగా - సరస్వతీ దయవల్ల మహా కవిగా మారిన కాళిదాసు కధను చెప్పుకోవచ్చు . ఇందులో బ్రహ్మ ఇవ్వని విద్యలను సరస్వతి ఇవ్వటం చూస్తాము . ఇందుకే కవులు- విద్వాంసులు తాము బ్రహ్మ అనుగ్రహంతో లేదా అయన ఇచ్చిన బుద్ధి తో కవిత్వాలు రాసాము అని చెప్పకుండా - సరస్వతీ కటాక్షముతో తాము కవుల మైనామని చెప్పు కుంటారు .

సరస్వతి రూపంతో పాటు గా చిత్రించబడె తామరపువ్వు - హంస - కమండలం వంటివి ఆమె తొలినాళ్లలో ఒక నదీ దేవత అని మర్చిపోవద్దు అని చెపుతాయి . సరస్వతి చేతుల్లో వుండే వీణ సంగీత కళలకు , పుస్తకము అన్ని రకాల చదువులకు , జప మాల -ఆధ్యాత్మిక జ్ఞానము మీద ద్రుష్టి నిలుపుటకై ఆరాధించ వలసిన దేవత అని చెబుతాయి .

ఇదే విధంగా చాలా సందర్భాలలో - మన పూర్వికులు - గతకాలపు విషయాలను మరుగు పరచకుండానే - క్రొత్త కల్పనలు చెపుతూ / ఉంటారు - కానీ మనము అతి లేటెస్టు కల్పనలనే తెలుసుకుంటూ ఉంటామని నా అభిప్రాయము.

ఈ రచన సేకరణ వివరణ విశ్లేషణ అన్నీ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత అభిప్రాయాలు.



ఆన్ ది ఇండస్ -12   indusk12   10-01-26

సరస్వతి నది గురించి ఇంతకు మునుపు చెప్పినదానిపై మరికొంత ముందుకు .
---సరస్వతీ నది మీద వున్నా గౌరవము కొద్దీ - ఆమె అంతర్వాహినిగా ప్రవహిస్తూ వచ్చి గంగా యమున ల లో కలుస్తున్నదని - అదే త్రివేణీ సంగమము అని చెప్పి - సరస్వతి నది పై జనులకు భక్తి భావము నశించి పోకుండా చూసుకుంటూ వచ్చారు . త్రివేణి సంగమంలో సరస్వతి నది కలుస్తూ వున్నది అనటానికి - భౌతిక ఆధారాలు ఏమీ లేవు .

Ghaggar ఘగ్గర్ అని ఇండియాలోనూ Hakra హక్రా అని పాకిస్తానులోనూ పిలవబడే నది ఒకటున్నది . ఈ నదికి Ghaggar-Hakra అని వ్యవహార నామము .

ఈ నది హిమాచల్ ప్రదేశ్ లోని శివాలిక్ హిల్స్ లోపుట్టి పంజాబ్ హర్యానా కుండా రాజస్థాన్ లోకి వచ్చి రాజస్థాన్ లోని థార్ ఎడారిలోకి ప్రవేశించి మాయం ఐ పోతుంది . థార్ ఎడారి భారత్ మరియూ పాకిస్తానుకు మధ్య ఒక సరిహద్దుగా ఉంటుంది . దాదాపు 85% థార్ ఎడారి ఇండియాకి. మిగతాది పాకిస్తానుకు చెందుతుంది .

Ghaggar-Hakra భారత దేశపు థార్ డెసర్ట్ లోకి ప్రవేశించి- దాదాపు   320 km ప్రవహించి ఆపై పాకిస్తాను కు చెందిన థార్ ఎడారిలోకి ప్రవేశించి అదృశ్యం ఐ పోతుంది .ఈ   Ghaggar-హక్రా నది వర్షా కాలము లో ప్రవహించి ఆ తరువాత ఉనికిని కోల్పోయే నది . చాలా మంది విద్వాంసులు ఈ నదియే వేదాలలో పేర్కొనబడిన సరస్వతీ నది యని భావిస్తారు . ఈ నదీ తీరం లో అనేక నాగరికపు ఆనవాళ్లు కనపడటం తో ఇది పూర్వకాలం లోని సరస్వతి నది ఏ ఐ ఉండవచ్చునని నమ్ముతారు .ఈ నదికి Kaushalya, Markanda, Sarsuti, Tangri, and Chautang అనే ఉపనదులు కూడా వున్నాయి .కౌశల్య, మార్కండ , సర్సుటి , తంగ్రి మరియూ చౌతాంగ్ అనే నదులు అన్నీ కూడా కూడా సీజనల్ నదులే .వర్షాకాలంలో మాత్రమే ఉనికిలో ఉంటాయి . ప్రాచీన కాలంలో మర్ఖండా నదికి అరుణా నది యని , చౌతాంగ్ నదికి   Drishadvati. దృషద్వతి అని పేర్లు .

ఇండస్ వ్యాలీ నాగరికతలలో వర్ధిల్లిన పట్టణాలలో ముఖ్యమైనవి - హరప్పా , మోహన్జో దారో , లోథాల్ , ధోలవిరా , కలిబంగం ,మరియూ రాఖీగర్హి , . ఈ ప్రాంతాలలో వున్నా నీటి పారుదల సౌకర్యాలు , ధాన్యాగారాలు , ముగునీటి పారు దల వ్యవస్థ లు వంటివి ఈ పట్టణాలు ఆనాటికి ఎంతో నాగరికత కల ప్రజలతో నిండి ఉండేవని చెపుతాయి.ఇందులోని ప్రజలందరూ ఎదో ఒక క్రమశిక్షణతో స్థిరమైన ఆలోచనలతో జీవించారని చెప్పవచ్చు. వీరు కొలత రాళ్లు standardized   weights ను కూడా కలిగివున్నారు . ఒక కొలత ప్రమాణాన్ని నిర్ణయించటం దానినిఇతర ప్రజల చేత ఇతర వ్యాపారులచేత ఆమోదింప చేయటం ఏమీ తక్కువ పని కాదని మనము గ్రహించాలి . ఈ రాళ్లను బట్టి ఇండస్ వాలీ

జనులు నాగరికత సాధించినట్లు నిర్ణయించారు . ఇవే కొలత రాళ్లను బట్టి వీరు వర్తక వాణిజ్యాలను ముమ్మరంగా చేసే వారని కూడా నిర్ణయించారు.

Harappa: నేటి పాకిస్తాన్ లోని పంజాబ్ లో వున్నది , మొదటిగా కనుగొనబడిన పురాతన నాగరికతా పట్టణం ఇదే .

Mohenjo-daro: నేటి పాకిస్తాన్ యొక్క సింధ్ లో వుంది ., ఇక్కడ వున్నా "Great Bath," అనే ప్రదేశము ఈ పట్టణములో తలమానికం వంటిది. 2500 BCE నాటి ఈ కట్టడం మత పరమైన సామూహిక స్నానాల కోసం కట్టి వుంటారు అని భావిస్తారు . దీనిలో వాటర్ ప్రూఫింగ్ అనే సాంకేతికత విద్యను ప్రదర్శించారు .

లోథాల్ -- ఇండియా గుజ రాత్ లోని ఒక రేవు పట్టణం . దీనిలో నౌకా వాణిజ్య వ్యాపార కార్యకలాపాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించ బడి వున్నాయి .ఇవాళ గుజరాతీలు వాణిజ్య రంగములో అగ్రగాములుగా వున్నారు అంటే --ఈ లోథాల్ పట్టణపు నాగరికతా మూలాలే వారి వ్యాపార కౌశలానికి పునాదులుగా నిలిచాయి .నేను చెప్పిన ఈ మాటకు గూగుల్ ఏ ఐ కూడా ఒప్పుకున్నది .

ధోలవిరా -ఇండియా గుజరాత్ లో వున్నది , రాతిలోకి చెక్కబడిన శిలా రీతులను ,ఏది ఏ ప్రాంతమో తెలియ పరిచే పేరు గల శిలాఫలకాలు{ సైన్ బోర్డులు }ఇక్కడ లభించాయి .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

image is about a indus valley civilization sign board at dholavira

ఆన్ ది ఇండస్ -13 INDUSRK 13 11-01-26

ఇండస్ నాగరికత అభివృద్ధి చెందిన ప్రాంతాల గురించి తెలుసుకుంటూ వున్నాము .

Kalibangan: - Rajasthan- India;లో వున్నది . ఇక్కడ వ్యవసాయం కోసం దున్నబడిన భూములు - మరియూ ఈ భూభాగంలో ఎప్పటినుండో ఒంటెలు - పెంపకం చేయబాడ్డాయని తెలిపే ఆధారాలు వున్నాయి .

Rakhigarhi - ఇది హర్యానా , ఇండియా ; లో వున్నది , మట్టి లేదా ఇటుక ఇళ్ల నిర్మాణాలు ఈ చోట కనుగొన బడ్డాయి .Rakhigarhi అనే మాటకు అలాగే ఉండనిచ్చేది లేదా రక్షణను ఇచ్చే చోటు అని అర్ధము . ఇల్లు అనేది రక్షణను లేదా మనను అలాగే ఉండనిచ్చే ప్రదేశము అనుకుంటే -ఇక్కడ అలాంటివి అనేకం వున్నాయి . ఇల్లు మనని అలాగే ఉండనిచ్చే ప్రదేశం ఎట్లాగా అవుతుంది అంటే - కొండ గుహలు వంటివి , వాతావరణాన్ని బట్టి మనుష్యులకు అనేక సవాళ్ళను విసురుతూ ఉంటాయి . ప్రకృతి మరియూ దాని వాతావరణము విసిరే సవాళ్లకు మనమిచ్చిన జవాబే మనం కట్ట నేర్చిన ఇల్లు . మన ఇల్లు మనకు ఏ సవాలునూ విసరదు అనే నమ్మకం తో మన పూర్వికులుఅనేక రకాల ఇంటి నిర్మాణాల విధానాలను అభివృద్ధి చేసుకొని రాగా - ఇంటిలో లోపాలను గుర్తించటానికి అంటూ నేడు వాస్తు శాస్త్రము ప్రచారం లోకి రావటం విచారించ దగ్గది .

Banawali: హర్యానా , ఇండియా లో వున్నది. ఈ ప్రాంతము హరప్పా నాగరికతకన్నా ముందు ఇంకా ఎదో నాగరికత ఉందని తెలుపుతుంది .

Chanhudaro: ఈ ప్రదేశం నేటి పాకిస్తాన్ యొక్క సింధ్ , ప్రాంతంలో వుంది . ఇచ్చట పూసలతో కంఠ ఆభరణాలు తయారు చేసే టందుకు ప్రత్యేకాంగా పని వారు ఉండేవారని తెలుపుతుంది .

ది ఇండస్ సివిలిజషన్ అనేది కనీసం 386,000 చదరపు కిలో మీటర్ల నుండి 579,౦౦౦ చదరపు కిలోమీటర్ల లో విస్తరించి వున్న నాగరికత అని అంచనా వేస్తారు . ఇంత విశాల విస్తీర్ణంలో పైన చెప్పిన పట్టణాలు కాక ఇంకా ఎన్నో చిన్న చిన్న ఊర్లు వండక తప్పదు కదా ? అలాంటివి దాదాపు 1000 పైగా ఉన్నట్లు కనుగొన్నారు . ఇంత విస్తీర్ణంలో ఒక నాగరికత విస్తరిల్లటం బట్టి దీనికి ప్రపంచ నాగరికతలలో ని ఒక గొప్ప నాగరికత అన్న ప్రాముఖ్యం దక్కింది . అంతేగానీ ఈ ఇండస్ నాగరికత ప్రపంచంలో ఉన్న ఇతర నాగరికతలను మించి ముందుకు పోయింది అనలేము .

ఇతర ప్రపంచ నాగరికతలు అంటే Egypt, Mesopotamia, మరియూ China. నాగరికతలు అని.

ఈజిప్షియన్ సివిలిజషన్ pyramids, పిరమిడ్లు , pharaohs /రాజమందిరాలు , hieroglyphs, అంటే చిత్రలిపి వంటివి కలిగివుండటం ద్వారా - ఓ ప్రత్యేక నాగరికత గా గుర్తింపు పొందింది. వీరి నాగరికత వైద్య రంగానికి.మరియూ లెక్కకట్టటము అనే ప్రక్రియకు పునాదులు వేసింది . సూర్యిని బట్టి కాలం లెక్కించటం , మరుజన్మ గురించి ఎన్నో స్పష్టమైన ఊహలను వీరు వదిలి వెళ్లారు . ఇండస్ వాలీ సివిలిజషన్ వారు ఖగోళ శాస్త్రము మీద అవగాహనా తో వున్నారని - ఎదో రకంగా కాలాన్ని లెక్కిస్తూ ఉండేవారని తెలుసుకోబడింది . కానీ చంద్ర మానం ప్రకారం రాయబడే పంచాంగాలకు వీరు పునాదులు వేయలేదు పంచాంగాలు అనేవి ఈ నాగరికత తరువాతది ఐన ఐన నాగరికతలో సృష్టి ఐంది . పంచాంగాన్ని lunisolar కేలండర్ అంటారు .సూర్యని కదలికలు చంద్రుని కళలను {ఆకారం లోని హెచ్చుతగ్గులను} రొండింటినీ బట్టి బట్టి కాలనిర్ణయాన్ని చేసేదాన్ని lunisolar కేలండర్ అంటారు. .సూర్యునియొక్క సంవత్సరం తో పోల్చినపుడు చంద్రుని యొక్క సంవత్సరం చిన్నదిగా ఉంటుంది . చంద్రుని సంవత్సరం 354 రోజులను కలిగిఉంటే సూర్యుని సంవత్సరము 365.25 రోజులు కలిగి ఉంటుంది. ఈ ౦.25 ని ఎడ్జెస్ట్ చేయటానికి అని సూర్య మానం- అనుసరించే కాలెండర్లు ప్రతి నా లుగు సంవత్సరాలకు ఒక సారి లీప్ ఇయర్ అని చెప్తారు . lunisolar కేలండర్ సూర్యిని సంవత్సరానికి చంద్రుని సంవత్సరానికి వున్నా తేడాని అధిక మాసం లోకి తెచ్చి లెక్క సరి పెట్టింది .రొందింటి మధ్య వున్న తేడా 11 రోజులు కాబట్టి అధికమాసం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి వస్తుంది లేదా 19 సంవత్సరాలలో ఏడూ సార్లు అధిక మాసాలు

వస్తాయి . అధికమాసం అనేది చైనా కాలెండర్ లో కూడా వుంది. సీజను/ ఋతువులను పట్టి పండగలు రావాలన్న ఉద్దేశ్యంతో lunisolar కేలండర్ ని వాడుతారు . చైనా వారికి కూడా సంప్రదాయపు లునిసొలర్ కాలెండర్ వుంది . వీరు ఒక సంవత్సరానికి 12 నెలలు పెట్టుకుంటూ వచ్చి - అధికంగా రోజులు వున్నా సంవత్సరానికి 13 నెలలు ఉన్నట్లు రాసుకుంటారు . చైనా వారికి కూడా 19 సూర్య సంవత్సరాల కాలంలో 13 నెలలు కల చంద్ర సంవత్సరాలు ఏడూ వస్తాయి .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

ఆన్ ది ఇండస్ 14 13-01-26

దీనికి ముందు భాగంలో ప్రసిద్ధి చెందిన ప్రపంచపు పురాతన నాగరికతల లో ఒకటి ఐన ఈజిప్ట్ నాగరికత గురించి గురించి చెప్పాను .ఈజిప్టు నాగరికత అంతరించి పోవటానికి గల కారణాల్లో ముఖ్య మైనది " కరువు" . కరువు అంటే వర్షాలు లేక వచ్చిన ఆహారపు కరువు అని కాదు . నదులకు ముఖ్యంగా నైల్ నదికి వరదలు వచ్చి పంటలు కొట్టుకుపోవడం వల్ల వచ్చిన కరువు . నదులు పొంగి వ్యవసాయపు నేల వరదల్లో కొట్టుకో పోవటం / మునిగి పోవటం వల్ల వచ్చిన కరువు . ఈ కరువు అనేక మార్పులకు మూల కారణమై ఈజిప్టు నాగరికతను అంతం చేసింది .

ఇక ఇండస్ వాలీ సివిలిజషన్ అనేది కూడా వాతావరణం లోని మార్పుల వల్ల , దీర్ఘకాలం పాటు ఆహారపు కరువు పరిస్థితులు నెలకొన్న తరువాత , అంతరించి పోయింది . అప్పుడు ప్రజలు అక్కడనుండి తరలి వేరే ప్రాంతాలకు వలసలు పోయారు . ఇవాళటి భారతీయ పల్లె నాగరికత , కరువుతో కాక సౌకర్యాల లేమితో అంతరించి పోతోంది .

మూడవ నాగరికత ఐన Mesopotamian నాగరికతలో, పట్టణ నిర్మాణాలు , అభివృద్ధి చెందిన వయసాయ విధానాలు . నీటి పారుదల విధానాలు వున్నాయి . ఈ నాగరికులు వ్రాత ని కనిపెట్టారు . వీరి వ్రాత విధానాన్ని cuneiform అంటారు .ఈ వ్రాత విధానం లోని

అక్షరాలూ బొమ్మల లాగా కాకా ఏవో వస్తువులుపక్క పక్క పక్కన ఒక అర్థం కోసం పెట్టిన వాటి లాగా ఉంటాయి .   వీరు ఒక న్యాయ వ్యవస్థ ను దానికి కావాల్సిన ధర్మ శాస్త్రము కూడా రాసుకున్నారు . ఆ శాస్త్రము పేరు "కోడ్ అఫ్ హమ్మురాబి" ఈ న్యాయ శాస్త్రము కన్నుకు కన్ను అనే న్యాయము భోదిస్తుంది . కానీ తన కన్ను పోగొట్టిన వారి కన్ను న్యాయ పరిహారం కింద కోరే హక్కు ప్రతి ఒక్కరికి లేదు . సామజిక హెచ్చు తగ్గులను బట్టి కన్నుకు కన్ను అనే న్యాయం అనే శిక్ష అమలు అయ్యేది . ఇప్పటికి కూడా పరిహారం విషయం లో న్యాయ వ్యవస్థలు ఇదే భావంతో పనిచేస్తూ ఉంటాయి.   వీరు ఒకరి కన్నా హెచ్చుమంది దేముళ్ళు ఉంటారని నమ్మారు . దేముళ్ళకు వీరు కట్టిన కట్టడాల పేరు జిగ్గురట్స్ ziggurats .

వీరి నాగరికత కూడా వాతావరణపు మార్పులు ,భూమిలో నీరు ఎక్కువగా ఇంకినందు వలన వచ్చిన కరువుల కారణంగా నశించి పోయింది .

నాలుగవది ఐన చైనా నాగరికత లో ని ప్రజలు మన నాగిరికత పొరుగున వర్ధిల్లిన నాగరికత కాబట్టి దీని గురించి కొంచెం వివరంగా తెలుసుకుందాము

" ప్రతి దానికీ { ఆలోచనకి లేదా నిర్ణయానికి } ఒక స్థిరమైన పునాది లేదా మూల కారణం ఉండాలి , ప్రతిదానికి వాస్తవికతే పునాదిగా ఉండాలి , ప్రతి ఒక్కరూ కలిసి ఉండాలి , ప్రతి వారినీ కలుపుకుంటూ పోవాలి , శాంతము ప్రతి దానికీ మొదటి పునాదిగా ఉండాలి " అనే ఆలోచనా పునాదులపై వీరు తమ నాగరికతను నిర్మించుకుంటూ వచ్చారు .   {మిగతా నాగరికతల వారు కట్టడాల ద్వారా తమ నాగరికత బహిర్గతం చేసుకోగా - వీరు తమ ఆలోచనల ద్వారా తమ నాగరికతను వెల్లడించుకున్నారు { శాంతము పునాదిగా వున్నా నాగరికత కాబట్టి – అని నమ్మి ఏ మన జవహర్ లాల్ నేహరూ గారు "Hindi Chini Bhai Bhai" (India and China are brothers) అని వుంటారు . ఆయన 1954 ఇలా అన్న తరువాత 1962 లో చైనా భారత యుద్ధము జరిగింది .}   ఆలోచనలకు ఎక్కువ ప్రాముఖ్యము ఇచ్చిన చైనా నాగరికత కు చెందిన చెరిత్ర ఎక్కువ వాస్తవాలను తక్కువ కల్పనలనూ కలిగి ఉంటుంది .

చైనీస్ సివిలిజషన్ , ఇండస్ వ్యాలీ నాగరికతలు సమకాలీనమైనవి   . వీరు కూడా మరణించిన తమ పెద్దలను పూజించారు . తాము కనిపెట్టిన భాషను అనగా తొలి నాటి చైనా భాషను ఎముకలపై న మరియూ తాబేలు డిప్పల మీద రాసి భద్రం చేసుకున్నారు. ఇట్లాంటి చైనీ భాష లిఖించి వున్నా ఎముకలను ఒరాకిల్ బోన్స్   (oracle bones) అంటారు . అదనపు విషయం ఏమిటంటే - చైనీయులు ఎముకలను అగ్నిలో బాగా వేడి చేసి - ఆ వేడి కారణంగా ఎముకల మీద ఏర్పడిన పగుళ్ళను చైనీస్ అక్షరాలతో సరి పోల్చుకొని - మనము పంచాంగము చూసి - రాబోయే కాలం లోని ఫలితాలను తెలుసుకున్నట్లు - భవిష్యత్తు ఫలితాలను తెలుసుకుంటారు . వీరు ఒక క్రమబద్ధమైన చెక్రవర్తి వ్యవస్థను - దానికి ఒకే ఒక కుటుంబము మూలమయ్యేటట్లు విధానాలు రూపొందించారు . కంచు కళా కృతులకు జీవం పోశారు . చైనా ప్రజలకు అవసర పడే వైరాగ్య పరమైన ఆలోచనలు కూడా ఈ నాగరికతలోని మొదలైనాయి . చైనా లో- Confucianism, Daoism అనే రెండు ఫిలాసఫీలు వున్నాయి . Confucianism అనేది వ్యక్తులు సుగుణాల రాసులుగా వుండాలనిబోధిస్తుంది . ఈ సిద్ధాంతము ప్రకారము మనిషి తాను ప్రదర్శించ గలిగినంత గొప్ప మనస్సును ప్రదర్శించాలి -- ప్రతి వ్యక్తి కూడా - మంచికైనా చెడుకైనా తానె ఉదాహరణగా ఉండాలి అన్నట్లుగా జీవించాలి --- ప్రతి వ్యక్తి - మరొకవ్యక్తి తో నమ్రతతో ప్రవర్తించాలి - ప్రతి వ్యక్తీ తల్లి తండ్రులను - పెద్దలనూ - వయో వృద్ధులను గౌరవించాలి . ఇక రెండొది ఐన Daoism వ్యక్తి తనకు దొరికి న లేదా ఎదురైనా ప్రకృతిని అనుసరించి బ్రతకాలని - ఆ ప్రకృతిని అనుసరించి న్యాయ అన్యాయాలను నిర్ణయించుకొంతో జీవించాలని తెలుపుతుంది .

చైనా నాగరికత వ్యక్తి గత శుభ్రత మీద ఎక్కువ ద్రుష్టి పెట్టినట్లు గమనించారు . హిందూ నాగరికత ఇండస్ రివర్ ఆధారంగా అభివృద్ధి చెందినట్లు వీరి నాగరికత ఎల్లో రివర్ అనే నది మీద ఆధారపడి అభివృద్ధి చెందింది .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

ఆన్ ది ఇండస్ 15   15-01-2026

ఇంతకు ముందు భాగంలో ఇండస్ నాగరికత లాంటి ఇతర నాగరికతల గురించి క్లుప్తంగా చేప్పాను . ఈ నాగరికతలలో ఒకటైన చైనా నాగరికత గురించి ఇందులో చెప్పుకుంటాము .

చైనా వారు అభివృద్ధి చేసుకున్న నాగరికతలో ప్రజల మొత్తానికి ఒకే నాయకుడు లేదా చక్రవర్తి ఉండాలని ప్రతి ప్రతి పాదించే సిద్ధాంతము అతి ముఖ్య మైనది . దీనిని అంటే వీరి ఈ సిద్ధంతాన్ని "Mandate of Heaven" అంటారు . ఈ మాటకు వివరణ - ఏమిటంటే --- నక్షత్రాలు లేదా నైతిక బలము అనే శక్తులు .- ప్రజలను న్యాయ సమ్మతంగా పరిపాలించ గల మనిషియందు తమ శక్తులను ప్రేవేశపెడతాయి .{ నా వివరణ - మనలో అనేక మంది గ్రహశాంతుల పూజలు నక్షత్ర శాంతుల పూజలు చేస్తూ వుంటారు . వీటి వలన ఎదో ప్రాయోజనం /ఫలితం వస్తుందని మన పూర్వికులు ఆలోచించారు అంటే - ఆ ఫలితం పూజలు/శాంతులు చేయించుకున్న ప్రతి ఒక్కరికీ వస్తుంది అని కాదు – న్యాయ అన్యాయాలు , ధర్మా అధర్మాలు గుర్తెరిగి ప్రవర్తిస్తూ వున్న వారికి మాత్రమే అదనపు శక్తీ వస్తుంది అని మనము గుర్తెరగాలి } నక్షత్ర శక్తులను పొందిన వ్యక్తి అనగా చక్రవర్తి సూర్యుని పుత్రునిగా భావింపబడతాడు . ఇతడు సూర్యుని పుత్రుడు ఐనందువలన ప్రజల మధ్య సఖ్యత కు - ప్రజల సౌభాగ్యము నకు వెలిసిన భాద్యత కలవాడై ఉంటాడు . { నా వివరణ - ఎన్నో కోట్ల ప్రాణులు .మానవులు వున్నారు . అన్నింటికీ సూర్యుడే ఆహారం సమకూరుస్తున్నాడు . వేటి మధ్యా సూర్యుని కారణంగా ఓ వివాదము రావటం లేదు . సూర్యుడు తాను వివాద రహితంగా వుండేట్లు- సర్వ సమ దృష్టితో ఈ సృష్టిని ఏలుతున్నాడు . చంద్రుడు కూడా ఇంతే - అందువల్ల మన పూర్వపు రాజవంశాలు వారు మేము సూర్య వంశీయులము చంద్ర వంశీయలము అని చెప్పుకునే వారు - దీని అర్థం " మేము సూర్య చెంద్రుల వలె వివాద రహితంగా ఏలుబడి చేసేవారము అని చెప్పుకోవటం }

"Mandate of Heaven" ప్రకారం అవసరమైన సమయాలలో తెలివిని ప్రదర్శించలేని రాజు విఫలత చెందిన రాజు అవుతాడు .{ ఒక యుద్ధములో రాజు యొక్క గెలుపు లేదా ఓటమి అతని సఫలత/ విఫలతకు కొలమానం కాదు అని చెప్పుకోవటం - నిజంగానే ఒక గొప్ప నాగరికతా లక్షణమే కదా ? . ఇదే రకంగా అవసరమైన సమయాలలో తెలివి ప్రదర్శించలేని

వ్యక్తి విఫలత చెందిన వ్యక్తి అవుతాడు . ఈ నాగరికపు ఆలోచన కారణంగా చైనీయులు తెలివి తేటలపై ద్రుష్టి పెట్టి తద్వారా ఉన్నతి సాధించారు } రాజు నైతిక విలువలను - సమదృష్టిని పాటించనపుడు కరువు కాటకాలు , వరదలు , ఉపద్రవాలు , వస్తాయి . ఇవి ఆ రాజు యొక్క పాలనను అంతము చేయవలిసిన సమయము వచ్చిందని ప్రజలకు సూచిస్తాయి. రాజు పై దేముని కరుణ సన్నగిల్లింది అని కూడ ప్రజలకు తెలియ పరుస్తాయి . రాజు అసమర్ధుడు , క్రూరుడు అయినపుడు అతనిపై జరిగే తిరుగు బాటు ని - దేముడు ఆ చెక్రవర్తి పై ఉంచిన భాద్యతలను ఉపసంహరించుకొనటానికి ప్రారంభించాడని తెలుసుకోవాలి . తిరుగు బాటు లేవదీసిన వారిలో ఉత్తముడు కొత్త రాజు కావలి .అనగా కత్తికి పని చెప్పి గెలిచిన ప్రతి వ్యక్తి రాజ్యానికి అర్హుడు కాదని చైనా నాగరికత చెపుతుంది . కాలము ఉదయము -మధ్యాన్నము -సాయంత్రము -రాత్రి , అనే విభాగాలుగా మారు తున్నట్లు రాజ్య అధికారము అనేది కూడా మారుతుండాలి . ఈ సిద్ధాంత సారాన్ని అనుసరించి చైనాలో అనేక విప్లవాలు తిరుగు బాట్లు వచ్చాయి. వాటిని ప్రజలు స్వాగతించారు . చైనా లో సక్సెస్ అయినా ప్రతి తిరుగుబాటు వెనుక ఇంతటి పూర్వ కాలపు పునాది వున్నది. ఇలాంటి పునాదులు ఏమీ లేని మన సంస్కృతి లో తిరుగుబాట్లు రావటం ఓ పగటి కలయే అవుతుంది . తిరుగు బాట్ల తరువాత వచ్చే రాజు - పన్నులు తక్కువ వసూలు చేయటం , వున్న నేలను సమర్ధవంతంగా పంపిణీ చేయటం వంటివి చేయాలనీ ఆశించే హక్కు ప్రజలకున్నదని చైనా నాగరికత ఉపదేశించింది . పగలు పోయి రాత్రి - రాత్రి పోయి పగలు వచ్చినట్లు రాచరికాలు వస్తూ పోతూ వుండాలని ఈ నాగరికత ప్రతిపాదించింది .

ఈ రాజుల వ్యవహారము అంతా చూస్తూ ఉంటే - మన సూర్య వంశ చెంద్ర వంశ రాజుల సంగతులు గుర్తుకు వస్తాయి . కానీ మన ఈ హిందూ నాగరికత మీద చైనీయుల ప్రభావం ఏమీ లేదు . అలాగే చైనా నాగరికత మీద హిందూ నాగరికతా ప్రభావం కూడా ఏమీ లేదు.

ఇక ఇండస్ నాగరికత లో ఒక ప్లాన్ ప్రకారం పట్టణాలు నిర్మించ బడినాయని - నీటి వసతులు కల్పింపబడినాయని తెలియ వస్తుంది వీరు స్వచ్ఛమైన నీటి ఆవశ్యకతను గుర్తెరిగారు .

.ఇండస్ వ్యాలీ వారు ఇప్పటి వరకూ ఎవరు చదవలేక పోయిన ఒక లిపిని మట్టి పలకల పైన మట్టి కుండల పైన రాశారు . వీరు చేసిన పునర్జన్మ అనే ఆలోచనలే హిందూ ఇజానికి పునాదులు అయినవి . చైనా వారు గట్టి రాజరికానికి తగ్గ పునాదులు వేసుకున్న రోజులలో హిందూ నాగరికత ప్రజల ఆరోగ్యము పట్టణాభి వృద్ధి మీద ద్రుష్టి పెట్టి వున్నారు . అప్పటికి వీరికి రాచరిక వ్యవస్థ లేదు

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

ఆన్ ది ఇండస్ 16

ఈ భాగంలో ఇండస్ వాలీ పురాతన తవ్వకాలలో లభించిన వివిధ ఆకృతులు వాటి అర్థాలు తెలుసుకుంటాము

ముట్టి ముద్రలు , మట్టి పలకలు వంటి వాటి పై లిఖించివున్న భాష ఏమిటో ఆ గుర్తుల అర్థం ఏమిటో ఇప్పటి వరకూ ఎవరూ కనుగొన లేక పోయారు .ఇప్పటికీ అర్థం కానీ వీరి భాషను ఇండస్ స్క్రిప్ట్ అన్నారు. ఈ స్క్రిప్ట్ లోని అక్షరాలూ బొమ్మల లాగా ఉంటాయి . ఈ భాషతో రాసిన రాతలు అతి తక్కువ నిడివి కలిగి అంటే సగటున ఐదు అక్షరాలకు మించి న వాక్యం లేకపోవటం, ఈ భాష అప్పటి తోటే అంతరించి పోవటం , ఈ భాషను ఉదహరిస్తూ ఇంకో భాషావారు ఏమీ చెప్పక పోవం - వలన ఈ ఇండస్ భాషలో ఏమి రాసివుందో అనేది ఇప్పటికీ అవగాహన కాలేదు. ఈ లిపిలో జంతువుల బొమ్మలు , ఒంటి కొమ్ము ఎద్దు బొమ్మ వంటివి ఎక్కువగా కనపడతాయి

ఇక ఏకాలంలో నైనా , ప్రజలలో హెచ్చు మంది ఒక భాష ఇతరులు ఇంకొక భాష మాట్లాడుతూ ఉండటం సహాజం . ప్రజలయొక్క ఈ అలవాటును ద్రుష్టి లో పెట్టుకొని - పురాతన శాసనాలు వంటివి రాసే వారు శిలకు ఒక పక్క ఒక భాషనీ రాసి , అదే శిలకు

మరొక పక్క ఇంకో భాషలో మొదట చెప్పిన విషయాన్నే తిరిగి చెపుతారు . దీనివల్ల ప్రపంచ నాగరికత లోని అనేక భాషలను తిరిగి అర్ధం చేసుకోవటం వీలైంది కానీ - ఇండస్ భాషకు సమాంతర లిపి కనపడలేదు . అందువల్ల ఇది చదవటం అసాధ్య మైంది

అట్లాగే పురాతన లిపిని రాసిన వారు - గుడుల మీద /గుడి గోడల మీదా దేముని కోసం అంటూ ఒక భాషను రాసి - ఆ రాతల యొక్క భావాన్ని సామాన్య ప్రజా కోసమని ఇంకో తేలిక పాటి భాషలో రాసి చెపుతారు . దేముడు చెప్పాడు అన్న పాదాల కోసం వాడే లిపిని Hieroglyphs లిపి అంటారు (Writing of the Words of the Gods) దేముడు చెప్పిన మాటలను సామాన్యులకు ఉద్దేశించి రాస్తే అది Demotic (Writing of the Books/People's Language) లిపి అవుతుంది

పైలాగా కాకుండా - ఒక రాజవంశము వారు పోయి కొత్త రాజవంశము వారు వచ్చినపుడు - కొత్త రాజులు తమ వాడుక భాషలో శాసనాలు రాయించి - అదే శాసనాన్ని - పాత రాజుగారి మద్దత్తు దారులు ఎవరన్నా ఉంటే వారు చదువుకోవటానికి వీలుగా - మాజీ రాజు వాడిన లిపిలో కూడా శాసనాలు చెక్కిస్తారు .

ఇంకా నగర పెద్దలు మరియూ మత పెద్దలు వంటి వారు ఎదో ఓ తీర్మానం చేస్తారు . దానిని రాజు ఆమోదించుతాడు . ఇలాటపుడు ప్రజలు ప్రతిపాదించినది ఒక భాషలోనూ , రాజు ఆఆమోదించింది చినది ఇంకో భాషలోనూ శాసనం పై రాస్తారు .

ఇట్లా ఒక పురాతన భాషకు సమాంతర మైన మరొక భాష లికింపబడి దొరుకుతుంది

ది ఎండ్



1 రైటర్స్ వైఫ్ **-** వారణాసి ఉమా దేవి

1&3 రైటర్స్ గ్రాండ్ సన్   **-** ఉమా నిఖిల్ నందన్

4. రైటర్ మూడేళ్ళ వయసులో